నవతెలంగాణ 1
నమ్మిన తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం | జనవరి 30, 2024 | www.navatelangana.com

ఎన్పీడిసిఎల్‌లో నలుగురు డైరెక్టర్లు ఔట్

- అక్రమ నియామకాలపై సర్కార్ ఆదేశం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌లో నలుగురు డైరెక్టర్లపై వేటు వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కంపెనీలో హెచ్ఆర్డి డైరెక్టర్ బి. వెంకటేశ్వర్‌రావు, ప్రాజెక్టుల డైరెక్టర్ పి. మోహన్‌రెడ్డి, కమర్షియల్ డైరెక్టర్ సంధ్యారాణి, ఐపిసి అండ్ ర్యాక్ డైరెక్టర్ పి. గణపతిలను తొలగిస్తూ ఆదేశాలిచ్చింది. జీవోఎంఎస్ నెంబర్ 18, జిఓఎంఎస్ నెంబర్ 45 నియమ, నిబంధనలకు భిన్నంగా వీరిని కొనసాగించడం విరుద్ధమని పేర్కొంది. డైరెక్టర్ల పదవీకాలాన్ని రెండు సార్లు పొడిగించడం లేదా నాలుగేళ్లపాటు పదవీలో వుండే అవకాశముంది. దీనికి భిన్నంగా ఎన్పీడిసిఎల్‌లో నలుగురు డైరెక్టర్లు ఎక్కువ పదవీకాలంలో వుండడం గమనార్హం. బి. వెంకటేశ్వర్‌రావు 10 ఏండ్లు 5 నెలలపాటు పదవీకాలంలో వున్నారు. పి.మోహన్‌రెడ్డి 5 ఏండ్ల 4 నెలలు, పి. సంధ్యారాణి 5 ఏండ్లు 4 నెలలు, పి. గణపతి 5 ఏండ్లు 4 నెలలపాటు పదవీకాలంలో కొనసాగుతున్నారు. వీరిని వెంటనే తొలగించి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సిఎండిని ఆదేశించారు. కొత్త డైరెక్టర్ల నియామకానికి నియమ, నిబంధనల ప్రకారం కొత్త నోటిఫికేషన్ జారీ చేయాలని సైతం సూచించింది.

హాస్టల్ విద్యార్థులకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-కమలాపూర్



బీసీబాయ్స్ హాస్టల్ విద్యార్థులకు, అసిస్టెంట్ బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ సిహెచ్ రవీందర్ రెడ్డి, దుస్తులు సోమవారం పంపిణీ చేశారు. బీసీ హాస్టల్‌లో విద్యార్థులు ఉంటూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న, ఆరో తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన దుస్తులను, బీసిడెవలప్మెంట్ ఆఫీసర్ హనుమకొండ సిహెచ్ రవీందర్‌రెడ్డి, బీసీ హాస్టల్‌వార్డెన్ శంకరయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా సిహెచ్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న సందర్భంగా విద్యార్థులు పరీక్షలను దృష్టిలో పెట్టుకొని చదువుకోవాలని సూచించారు.కష్టపడి చదివి మంచి మార్కులు తీసుకురావాలని, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, అరుణ్,రాజమౌళి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం: రేవూరి

నవతెలంగాణ-గీసుకొండ



పేదలఅభివద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మండలంలోని కొనయమాకులలో గల రైతు వేదిక భవనంలో 86 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యేపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పథకాల్లో భాగంగా కళ్యాణలక్ష్మి షాది ముబారక్ నగదు తోపాటు తులం బంగారం కూడా హామీ ఇవ్వడం జరిగిందని దానిని త్వరలో అమలు చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పులకుప్పగా మార్చిందన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీవో వీరేశం, ఎంపీపీ బీమగాని సౌజన్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్, నాయకులు చాడ కొమురారెడ్డి,కూసంరమేష్ ,సాయిలి ప్రభాకర్, నాగారం స్వామీ, ఎంపీటీసి రజితసారంగం, జావేద్ దూలం వేంకటేశ్వర్లు, రహిమ్, చంద్రయ్యపల్లీ సర్పంచ్ ఆకుల స్రవంతి రుద్రప్రసాద్, వజ్రంరాజు,కొమ్ము శ్రీకాంత్, క్రాంతి, రాజు, పాషా, జన్ను రమేష్, నాగరాజ, ప్రవీణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా రక్షణ చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-నెక్కొండ



మండలంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయలో ఏపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ భవాని అధ్యక్షతన శ్రీనివాస్ ఏపీఎం ఆధ్వర్యంలో సీఏల సమావేశంలో సఖి సెంటర్ నుండి సైకోసోషల్ కౌన్సిలర్ సుధ పాల్గొని సమాజంలో మహిళలు, బాలికలు ఎదురుకుంటున్న సమస్యలు, హింసలపైనా అవగాహన కలిపిస్తూ వాటి పరిష్కారానికి మహిళలకు. బాలికలకు సంబంధించిన హక్కులు చట్టాల గురించి వివరించారు. దీనిలో ముఖ్యంగా గృహహింస చట్టము గురించి మహిళలకు అవగాహన కల్పించారు. అలాగే కుటుంబంలో జెండర్ సమానత్వం గురించి మాట్లాడుతూ ఆడ,మగ పిల్లలని సమానంగా పెంచాలని ఆడపిల్లల అంశాల పట్ల మగ పిల్లలను కూడా సెన్సిటైజ్ చేయాలని వివరించారు. మహిళలు సమస్యల్లో ఉన్నప్పుడు ఉపయోగించుకోవాల్సిన మహిళ హెల్ప్ లైన్ 181,100 గురించి సమాచారం ఇచ్చారు.

సఖి సెంటర్ నుండి అందిస్తున్న కౌన్సిలింగ్, పోలీస్, న్యాయ, వైద్య, తాత్కాలిక వసతి, రెస్క్యూ వంటి సేవల గురించి వివరించారు. ఈ సమావేశంలో సఖిసెంటర్ కౌన్సిలర్ నిర్మలదేవి, 40 మంది సీపీలు, సిసిలు, పాల్గొన్నారు.

దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే రేవూరి

నవతెలంగాణ-సంగెం



మండలంలోని ఎల్గుర్‌రం గంపేటలోని దర్గా (ఉర్సు) ఉత్సవాల్లో సోమవారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి మొదటి సారిగా దర్గాకు వచ్చిన ఆయనను దర్గాపీఠాధిపతులు ఘన స్వాగతం పలికారు. దర్గాను దర్శించుకుని చాదర్ కప్పి పీఠాధిపతులతో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్ర మంలో మైనారిటీసెల్ అధ్యక్షుడు పాషా, సొసైటీ డైరెక్టర్ జనగాం రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు చోల్లేటి మాధవరెడ్డి, కార్యకర్తలు, మహి ళలు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-గీసుకొండ



మండలంలోని ఏలుకుర్తి హవేలీ గ్రామానికి చెందిన మైదం ప్రేమలీల అనే పేద మహిళ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించింది. విషయాన్ని తెలుసుకున్న గీసుకొండ మండల కేంద్రానికి చెందిన పెగల్లపాటి లక్ష్మీనారాయణ తన సన్నిహితుడు కర్నకంటి రామ్మూర్తి ద్వారా రూ. 5వేలు పంపించి ఆర్థిక సాయం చేసి తన గొప్పతనాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మందు రాజేందర్ సందీప్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు ఘనంగా సన్మానం

నవతెలంగాణ-దుగ్గొండి



మండలంలో సక్రమంగా పనిచేసిన సర్పంచుల పనితీరు చాలా బాగుందని ఎంపీపీ కాట్ల కోమలా భద్రయ్య అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఫిబ్రవరి 1తో పదవి బాధ్యతలు కోల్పోతున్న సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలను క్షేత్రస్థాయిలో సర్పంచులు చురుగ్గా పనిచేసినందున జిల్లాలో మండలానికి మంచి పేరు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ వెంకటేశ్వర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పట్టభద్రుల నమోదు పూర్తి చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం ఓటు వజ్రాయుధం, మన ఓటు హక్కు వినియోగంపై 2020 నవంబర్ వరకు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వారికి ఉపాధ్యాయులు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు బూక్యా రాములు, ప్రధాన కార్యదర్శి ఉగ్గే రమేష్‌లు కోరారు. పట్టభద్రులు నమోదు కార్యక్రమం వంద శాతం పూర్తి చేసి విజయవంతం చేయాలని పిఆర్టీయు టియస్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు పింగళి శ్రీపాల్‌రెడ్డి పిలుపు మేరకు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో పిఆర్టియు మండల బాధ్యులు తెలిపారు.


సర్పంచ్‌ని సన్మానించిన ఎమ్మెల్యే రేవూరి

నవతెలంగాణ-గీసుగొండ



మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామ సర్పంచ్ ఆకుల స్రవం తి రుద్రప్రసాద్ ను ఎ మ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి శాలువాగప్పి ఘ నంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఇంత చిన్న వయసులోనే సర్పంచిగా కావడమే కా కుండా గ్రామప్రజలు మన్ననలను పొందుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.

బీఆర్ఎస్‌లో అంతర్మథనం... ఓటమిపై మల్లగుల్లాలు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

శాసనసభ ఎన్నికల్లో ఓటమితో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీలో నేతలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఓటమికి కారణాలను విశ్లేషిస్తున్నా, ఓటమి అనంతరం సైతం నేతల్లో మార్పు రావడం లేదని వాపోతున్నారు. గ్రామస్థాయిలో గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించడం, జిల్లా అధ్యక్షులను నియమించినా, కార్యవర్గాలు లేకపోవడం, పార్టీ నిర్మాణాన్ని విస్మరించడం, ఎమ్మెల్యేలే బాస్‌లని దిశానిర్దేశం చేయడంతో మిగతానేతలకు ప్రాధాన్యత లేకపోవడంతో గ్రామ, మండల, నియోజకవర్గస్థాయి నేతల్లో తీవ్ర అసంతృప్తి ఏర్పడి అదికాస్తా బిఆర్ఎస్ అభ్యర్థి ఓటమికి కారణమైందని పార్టీ విశ్లేషించింది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ సమీక్షా సమావేశాల్లో పార్టీనేతలు నేతలపై బహిరంగంగానే విమర్శిస్తున్నా, వారిలో మార్పు రాకపోవడం గమనార్హం. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఇప్పటికే వరంగల్ పశ్చిమ, పాలకుర్తి, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో పార్టీ సమీక్షా సమావేశాలను నిర్వహించింది. ఈ సమావేశాల్లో పలువురు నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లాల అధ్యక్షులను నియమించి పార్టీ నిర్మాణాన్ని విస్మరించింది. శాసనసభ ఎన్నికల్లో ఓటమి చవిచూసినా నేటికీ జిల్లాస్థాయిలో పార్టీ నిర్మాణం లేని పార్టీ బిఆర్ఎస్సే కావడం గమనార్హం. ఈ విషయాన్ని సమీక్షించుకొని సరిదిద్దుకోవడంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం విఫలమైంది. హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి జిల్లాలకు అధ్యక్షులను నియమించి వదిలేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు వంటి పదవులను నియమించకుండా గాలికొదిలేశారు.

పార్టీ నిర్మాణంపై పార్టీ రాష్ట్ర నాయకత్వం ఏనాడు శ్రద్ధ వహించకపోవడం గమనార్హం. ఈ క్రమంలో ఎమ్మెల్యేనే బాస్ అని ప్రకటించిన నేపథ్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, జడ్పీ చైర్మన్లు, మేయర్, మున్సిపల్ చైర్మన్లు అందరూ డమ్మీగా మారారు. ప్రతిదీ ఎమ్మెల్యే వద్దకే వెళ్లాల్సి రావడం, వారిలో అహంకారాన్ని పెంచింది. జిల్లాస్థాయి, నియోజకవర్గస్థాయిలో కీలక నేతలకు ప్రాధాన్యత లభించలేదు. దీంతో వారిలో వారురగిలిపోయారు. అది అసెంబ్లీ ఎన్నికల్లో చూపించారు. ఫలితమే శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓటమి అని రాజకీయ పండితులు వ్యాఖ్యానిస్తున్నారు.

తప్పులు చేసినా ప్రేక్షక పాత్రే..

ఎమ్మెల్యేలు తప్పులు చేసినా పార్టీ రాష్ట్ర నాయకత్వం మందలించకపోవడంతో పదేపదే ఎమ్మెల్యేలు అవే తప్పులు చేస్తూ పోయారు. నియోజకవర్గాల్లో తీవ్ర వ్యతిరేకత వుందని ప్రచారం జరిగినా, గెలుపు మనదేనన్న అతివిశ్వాసంతో బిఆర్ఎస్ బోల్తా పడిందని రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. ఎమ్మెల్యేలు చేస్తున్న తప్పులు తెలిసినా, సీఎం, పార్టీ నాయకత్వం మందలించకపోవడం బిఆర్ఎస్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను పెంచింది. వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, పరకాల, మహబూబాబాద్ నియోజకవర్గాల్లో తీవ్రవ్యతిరేకత వస్తుందని తెలిసినా 'డోంట్ కేర్' అన్నట్టుగా పార్టీ వ్యవహరించింది. ఫలితంగా బిఆర్ఎస్ భారీ మూల్యాన్ని చెల్లించుకుంది.

భూ ఆక్రమణలతో తీవ్రనష్టం

ఉమ్మడి వరంగల్ జిల్లాలో భూ ఆక్రమణలు, సెటిల్‌మెంట్లు, బెదిరింపులతో పలువురు బిఆర్ఎస్ అభ్యర్థులు ఓటమిని చవిచూశారు. పలు నియోజకవర్గాల్లో భూ ఆక్రమణలపై నాటి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు నేరుగా ఫిర్యాదులు చేసినా, వారు పట్టించుకోలేదు. పైపెచ్చు ఫిర్యాదులు చేసిన వారిని పోలీసు అధికారులతో బెదిరింపులకు గురిచేయడం మరింత నష్టానికి కారణమైంది.

అక్రమాస్తులను పెంచుకోవడంపై సైతం విమర్శలు వచ్చినా రాష్ట్ర పార్టీ నాయకత్వం ఎమ్మెల్యేలను వెనుకేసుకు రావడంతో వారు అహంకారపూరితంగా వ్యవహరించారు. ఈ వ్యవహారశైలే బీఆర్ఎస్ కొంపముంచింది.

గుణపాఠం ఏదీ..?

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇప్పటికీ సరైన దిద్దుబాటు చర్యలు చేపట్టడం లేదని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. పార్టీ నిర్మాణాన్ని గాలికొదిలేసిన నాయకత్వం ఇప్పటికీ పార్టీ నిర్మాణంపై దృష్టి కేంద్రీకరించకపోవడం గమనార్హం. జిల్లా పార్టీ అధ్యక్షులుంటారే తప్పా కార్యవర్గాలుండవు. ఇదిలావుంటే నియోజకవర్గ, మండల స్థాయిలో కమిటీలు లేకపోవడంతో పార్టీలో సమన్వయం చేసే నేతలే కరువయ్యారు. ఫలితంగా గ్రామస్థాయిలో గ్రూపులను ఎమ్మెల్యేలే ప్రోత్సహించడంతో మండలస్థాయి నేతలపై వ్యతిరేకత పెరిగి ప్రజలే తిరుగుబాటు చేసే పరిస్థితి ఏర్పడింది.

కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించకపోవడం, ముఖ్యంగా ఉద్యమ నేతలను విస్మరించడం, మోసం చేసే నేతలకు ప్రాధాన్యతనివ్వడంతో బిఆర్ఎస్ క్షేత్రస్థాయి కార్యకర్తలకే బిఆర్ఎస్ ఒకసారి ఓడిపోవాలనే కోరిక కలిగిందని పార్టీ సీనియర్ నేతలు స్పష్టం చేస్తున్నారు. ఫలితంగానే శాసనసభ ఎన్నికల్లో ఓటమి ఎదురైందని, ఇప్పటికైనా రాష్ట్ర పార్టీ గుణపాఠం నేర్చుకొని పార్టీ నిర్మాణం చేపట్టకపోతే వచ్చే ఎన్నికల్లో కూడా ఓటమి తప్పదని వ్యాఖ్యానిస్తున్నారు.

అధికారులు ప్రజలకు బాధ్యతంగా సేవలందించాలి : మంత్రి పొన్నం



నవతెలంగాణ-భీమదేవరపల్లి

అధికారులు బాధ్యతతో పనిచేస్తూ విధుల్లో నిర్లక్ష్యం చేయరాదని బీసీ సంక్షేమం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలంలోని ముల్కనూర్ పల్లె దవాఖానను సోమవారం ప్రారంభించారు. బొల్లోనిపల్లి నుండి గట్లనర్సింగాపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డుకు, గట్ల నర్సింగాపూర్ గ్రామపంచాయతీ భవనానికి, చంటిపల్లి రోడ్డు నిర్మాణానికి, రసూల్‌పల్లి-మల్లారం గ్రామ పంచాయతీల నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల అభివద్ధి కోసం అధికారులు ప్రజా ప్రతినిధులు అవగాహనతో పని చేయాలన్నారు. మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్ గ్రేడ్ చేయడానికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ అదనపు కలెక్టర్ రాధిక గుప్త ట్రైనీ కలెక్టర్ శ్రద్ధశుక్ల, కాజీపేట ఏసిపి డేవిడ్ రాజ్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ యాకూబ్ పాషా, ఎంపీపీ జక్కుల అనిత రమేష్, తాసిల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో భాస్కర్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

వార్డుల్లో ప్రత్యేక అధికారులు : కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

వార్డుల్లో పారిశుధ్య పనుల నిర్వహణకు ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు జీడబ్ల్యూఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. సోమ వారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హల్ లో నిర్వహించిన కార్యక్రమంలో కమీషనర్ పాల్గొని సానిటేషన్, పన్నుల వసూళ్లు, పట్టణ ప్రణాళిక విభాగ అంశాలపై సమీక్షించి సమర్ధనిర్వహణకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రతి వార్డ్‌లో ఖచ్చితంగా 30-40 మంది పారిశుధ్య సిబ్బంది ప్రతి రోజు విధుల్లో ఉండాలని, విలీన గ్రామాల్లో 40 మంది విధుల్లో ఉండాలని, క్షేత్రస్థాయిలో తాను. ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, అట్టి క్రమంలో విధుల్లో లేకుంటే చర్యలు తప్పవని, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, పారిశుధ్య సిబ్బంది బయోమెట్రిక్ హాజరు వేసి విధులో లేకుంటే ఉద్యోగం నుండి తొలగిస్తామని హెచ్చరించారు.

శానిటరీ ఇన్స్పెక్టర్ లకు వారి డివిజన్ లలో ఎన్ని స్వచ్ఛ ఆటోలు పనిచేస్తున్నాయో కనీస అవగాహన కలిగి ఉండాలని, కమర్షియల్ నిర్మాణాల ఆక్రమణలు, పార్కింగ్ సంబంధ సమాచారంతో ప్రణాళిక తయారు చేయాలని, ఆక్రమణలు కూల్చి వేతలు చేపట్టాలని, టిఎస్-బిపాస్ సంబంధ సమా చారం అందుబాటులో ఉండాలని, రెవెన్యూ అధికారులు, బిల్ కలెక్టర్ లు పన్నుల వసూళ్ల కోరకు రూ పొందించిన ప్రత్యేక కార్యాచరణ కనుగుణంగా వసూళ్లు జరపాలని, ట్రేడ్ వసూళ్లలో లక్ష్యాన్ని చేరుకోవాలని పన్నులు చెల్లించకుంటే దుకాణాలు సీజ్‌చేయాలని, నల్లా కనెక్షన్ల వసూళ్లలో టాప్ 100 బకాయిలను గుర్తించి వాటి వసూళ్ల పై దష్టి సారించాలని, రాబోవు 2 నెలలు పన్ను వసూళ్లకు అత్యంత కీలకం అని, ప్రతివార్డుకు ఒక ప్రత్యేక అధికారిని, బిల్ కలెక్టర్‌ను నియమించి వసూళ్ల లో వేగం పెరిగేలా చూస్తామని అన్నారు. ముఖ్య ఆరోగ్యాధికారి, శానిటరీ ఇన్స్పెక్టర్‌లు, శానిటరీ సూపర్ వైజర్ లతో ప్రతి రోజు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి శానిటేషన్ మెరుగు పడేలా చూడాలని ఈ సందర్భం గా కమీషనర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అదనపు కమీషనర్‌లు అనిసుర్ రషీద్, రవీందర్ యాదవ్,ఎస్ఈ లు కృష్ణారావు,ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సిటీప్లానర్ వెంకన్న, బయలజిస్ట్ మాధవ రెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం,హెచ్ ఓ రమేష్, డిప్యూటీ కమిషనర్‌లు గొడిశాల రవీందర్,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలను పరిష్కరించాలి : టీవీకేఎస్



నవతెలంగాణ-నర్సంపేట

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్యసమ్మయ్య డిమాండ్ చేశారు. సోమవారం నర్సంపేట డివిజన్ పరిధిలోని ప్రభుత్వ భూములు కాపాడాలని, అర్హులైన పేద ప్రజలందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని, సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీవో కార్యాలయంలో సూపరిండెంట్ గారికి డిమాండ్లతో కూడిన మెమోరాండం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం లో అనేక మంది పేదలు సొంత ఇంటి స్థలాలు లేక ఇల్లు నిర్మించుకోలేక అనేక అవస్థలు పడుతు న్నారని భూములు కొనడానికి ఆర్థిక సోమత లేకుండా పేదలు నానా యాతన పడుతు న్నారని తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ ఈ ప్రభుత్వం పేదల సమస్యలను పరిష్కరించాలని నిలువ నీడలేని పేదలకు ఇంటి స్థలాలు కేటాయించి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నో ఆశలతో ఈ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలని నర్సంపేట నియోజకవర్గంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయని నర్సంపేట పట్టణంలో నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ పేరుతో ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని వ్యాపారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

పట్టణంలో 2004 సర్వే నెంబర్ లోని భూమి అన్యాకాంతం కావడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. 702 , 111 సర్వే నంబర్లు నెక్కొండ మండలం నర్సంపేట మండలాల్లో ప్రభుత్వ భూములు ఉన్నాయని వాటిని బయటకు తీసి అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఈ ప్రభుత్వాన్ని ఆయన కోరారు. వరంగల్ జిల్లాలో వేలాది వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు గత కొన్ని సంవత్సరాల నుండి అనేకమంది కబ్జాదారులు భూములను కబ్జా చేశారని ఆ భూములను వెలికి తీయాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని అలాగే ధరణి లో అనేక అవకతవకలు చోటుచేసుకొన్నాయని తెలిపారు . ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న భూములను మాయం చేశారని పాత రికార్డుల ప్రకారం భూములను పరిగణించాలన్నారు.

అలాగైతేనే భూములు రక్షింపబడతాయని ఈ ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వం ప్రభుత్వ భూముల విషయంలో పారదర్శకంగా వ్యవహరించి పేదలకు న్యాయం చేయాలని, నిలువ నీడలేని నిరుపేద ప్రజల కోసం ఈ ప్రభుత్వం పని చేయాలని ఆయన కోరారు ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాదాసి యాకూబ్, మొగులూరు శారద, పుచ్చకాయల నరసింహారెడ్డి, నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఆందోళన



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రంలోనీ తాసిల్దార్ ఆఫీస్ దగ్గర,సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో,ఇండ్లు నిర్మించుకున్న వారికి, ఇండ్ల పట్టాలు, ఇందిరమ్మఇండ్లు, సాంక్షన్ చెయ్యాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. 200 రోజులు పని దినాలు పెంచాలని, వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి, ముఖ్య అతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం, హనుమకొండ జిల్లా కార్యదర్శి, గుమ్మడి రాజుల రాములు,ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, రాష్ట్ర కమిటీ సభ్యురాలు అంబాల స్వరూప, జిల్లా కమిటీ సభ్యురాలు లోకిని స్వరూప, మండల కార్యదర్శి అంబాల మమత, కమిటీ సభ్యులు, సుందరయ్య నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

డాక్టర్ అశోక్‌కు భారతి చారిటబుల్ సన్మానం

నవతెలంగాణ-మట్టెవాడ

ఎనిమిది రాష్ట్రాల్లో బీసీ సమాజాన్ని జాగృతం చేస్తున్న బీసీ దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్ ను సోమవారం భారతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రాజేందర్ ప్రసాద్ ఘనంగా సత్కరించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం జన గణనలో కులగనన చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన సందర్భాన్ని పురస్కరించుకొని కరీమాబాద్, ఎస్ ఆర్ అర్ తోటలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వేణు, పంచాయతీరాజ్ ఇంజనీర్ల సంఘం నాయకులు సుధాకర్, అఖిలభారత పద్మశాలి ఇంజనీర్ల సంఘం నాయకులు యాదగిరి, ఎంపీడీవో విద్యాసాగర్, పద్మ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు కృష్ణశాస్త్రి, నాయకులు సారంగ పాణి, దామోదర్, సత్యరాజు,సుదర్శన్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రాము, కిరణ్, విజయ్‌చంద్ర, సాయి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని అగ్రం పహాడ్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాదాసి ఏలియా, జాతర చైర్మన్ శీలం రమేష్‌యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోరిగం స్వామి అద్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హనుమకొండ లోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి రేవూరి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యమని అన్నారు. కాంగ్రెస్‌లో చెరిన వారిలో మాజీసర్పంచ్ సారయ్య, రాజు, శ్రీకాంత్, లింగమూర్తి, వీరయ్య, కన్నయ్య, కుమార్ స్వామి, రమేష్, దేవిడ్రాజు ఉన్నారు. ఈ కార్యక మంలో రంగారెడ్డి, లింగమూర్తి, రమేష్, అనీల్ మనోజ్ పాల్గొన్నారు.

జర్నలిస్ట్‌కు ఎమ్మెల్యే రేవూరి పరామర్శ



నవతెలంగాణ-పరకాల

ఇటీవల పట్టణంలోని 12వ వార్డు పరిధిలో నివాసం ఉంటున్న జర్నలిస్ట్ నేరెళ్ల పరుశురాం ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమై కాలిపోయి నష్టం జరగడంతో సోమవారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జర్నలిస్టు పరశురాం ఇంటికి చేరుకొని షార్ట్ సర్క్యూట్ కు గల కారణాలను తెలుసుకున్నారు. అనంతరం ఇల్లును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ షార్ట్‌సర్క్యూట్ కు గల కారణాలను తెలుసుకొని ఎంత నష్టం జరిగిందో అధికారులను అంచనా వేసి నష్టపరిహారం తొందరగా అందించేలా చూడాలని ఆదేశించారు. అనంతరం ఆర్థికంగా కుటుంబానికి కొంత ఉపశమనం కలిగేలా సహాయ సహకారాలను అందిస్తానంటూ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు కటుకూరి దేవేందర్‌రెడ్డి, కౌన్సిలర్ పంజగిరి జయమ్మ, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో అందరికీ సమాన విద్యనందించాలి



నవతెలంగాణ-హన్మకొండ

సమాజంలోని ప్రజలంతా అభివృద్ధి చెందాలంటే అందరికీ సమాన విద్య, గుణాత్మక విద్యను అందించినపుడు మాత్రమే రాజ్యాంగం ఆశించిన సమసమాజ నిర్మాణం జరుగుతుందని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ అన్నారు. సోమవారం వరంగల్ మండల శాఖ అధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో ఫిబ్రవరి 11, 12 తేదీలలో జరుగుతున్న విద్యా వైజ్ఞానిక మహాసభల గోడ పత్రికను మానవ హక్కుల వేదిక జిల్లా నాయకుడు బండి కోటేశ్వర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోటేశ్వర్ మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంతో పాటు ప్రజాసమస్యల పై ఉద్యమిస్తున్న టిపిటిఎఫ్ మహా సభల గోడపత్రిక ఆవిష్కరించడం గర్వంగా ఉందని అన్నాడు. ఈ కార్యక్రమంలో పూజారి మనోజ్, జె.స్వామి, బైరీస్వామి, వి.సోమేశ్వర రావు, ఉట్కూరి అశోక్, బి.పూర్ణ చందర్, దొనం రమేష్, జహీర్, సయ్యద్ అశ్రఫ్, పరిపూర్ణచారి, సమ్మెట భద్రయ్య, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





నవతెలంగాణ-సుబేదారి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించే విధంగా ఆయాశాఖల అధికారు లు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ మహేందర్ జి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదు లను ఆయా శాఖల అధికారు లు పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వివిధ సమ స్యలపై ప్రజల నుండి102 వినతులు అందాయి. ఈ కార్యక్ర మంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తును త్వరగా పరిష్కరించాలి

వరంగల్ : ప్రజా వాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజి వాకడే అన్నారు.జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజి వాకడే, ఆర్డీవో వాసు చంద్ర, నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్డీఓపీడీ సంపత్‌రావు, జడ్పీ సీఈవో రాంరెడ్డిలతో కలసి ప్రజల నుండి పలు సమస్య లపై వినతులు స్వీకరించారు.ఈ ప్రజావాణి లో 21 శాఖలకు సంబంధించి మొత్తం103 దరఖాస్తులు రాగా రెవెన్యూ 47, జీడబ్ల్యుఎంసీ నుండి 13దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా వాణి లో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేసి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. హైదరాబాద్ ప్రజాదర్బార్‌లో రెండు విడతలుగా నిర్వహించిన (ప్రజా దర్బార్)ప్రజావాణిలో జిల్లాకు సంబంధించి 22 5 దరఖాస్తులు వచ్చాయని, వాటి సత్వరపరిష్కార నిమిత్తం సంబంధిత శాఖలకు పంపడం జరిగిందని, ఇంకను పెండింగ్‌లో ఉన్నవాటిని త్వరగా పరిష్కరించాలన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యార ప్రశాంత్, చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత సంవత్సరం కాలంగా వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలలు సంబం ధించిన మెస్ బిల్లులు సమారు రూ.6,300 కోట్లు పెండింగులో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి కష్ణ, స్వామి, అభిరామ్, తదితరులు పాల్గొన్నారు.

బల్దియా ప్రజావాణికి 103 వినతులు

బల్దియా ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరం లో నిర్వహించిన కార్యక్రమం లో కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషాతో పాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరై ప్రజల నుండి 103 వినతులను స్వీకరించి పరి ష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెంది అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీ రింగ్27,హెల్త్, సానిటేషన్9, ప్రాపర్టీ టాక్స్ 15,టౌన్ ప్లానింగ్52 వినతులను స్వీకరించారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా



నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ రాష్ట్రంలో అలాగే హనుమకొండ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత సంవత్సరం కాలంగా వసతి గృహాలు, గురుకులాలు, కెజిబివిలు ,ఆశ్రమ పాఠశాలలకు సంబంధించిన మెస్‌బిల్లులు సుమారు 6,300 కోట్లు పెండింగులో ఉన్నాయన్నారు. ఇప్పటివరకు వాటిని విడుదల చేయలేదు, గతంలో కేసీఆర్ ప్రభుత్వానికి అనేక సందర్భాల్లో విడుదల చేయాలని కోరిన ఫలితం లేకుండా పోయిందని అన్నారు. అలాగే గత ప్రభుత్వం పెంచిన మెస్ ఛార్జీలు కూడా క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదని, వార్డెన్లు అప్పులు తీసుకుని వచ్చి హాస్టల్స్ నడుపుతున్నారు. దీనివల్ల పేద విద్యార్థులు చదువుకుంటున్న వసతిగృహాలకు నాణ్యమైన భోజనం, వసతి కల్పించడం లేదని, అలాగే గత ఆరు సంవత్సరాల నుండి రాష్ట్రంలో 7200కోట్ల స్కాలర్ షిప్స్ ,ఫీజు రీయంబర్స్ మెంట్స్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇప్పటివరకు విడుదల కాలేదని,అనేక సార్లు ఉద్యమాలు చేసిన గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ఈ రాష్ట్రంలో 14లక్షల మంది విద్యార్థులు తమ ఫీజులు రాక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నటువంటి ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, అలాగే జిల్లా కేంద్రంలో ఎస్ ఎమ్ హెచ్ హాస్టల్స్ కు సొంత భవనాలు లేవన్నారు. అద్దె భవనల్లో ఉంటూ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు.

జిల్లా కేంద్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా లక్షల రూపాయల్లో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర్నుండి ఎలాంటి ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా నడుపుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు.ఈ సమస్యలపై తక్షణమే ఈ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు తీవ్రం చేస్తామన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, మడికొండ ప్రశాంత్, బొచ్చు ఈశ్వర్, జస్వంత్, సాయి, నితీష, ప్రదీప్, అనూష, ప్రవళిక, శిరీష ,సందీప్, శివ ,రాజ్ కుమార్, నిఖిల్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

కోదండరాంను కలిసిన వీజేఎస్ తరుణ్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నూతనంగా గవర్నర్ కోటలో ఎన్నికైన తెలంగాణ ఉద్యమ రథసారథి జనసమితి పార్టీ అధినేత ప్రొఫెసర్ కోదండరాం విద్యార్థి జన సమితి స్టేట్ సెక్రెటరీ కేశపాక తరుణ్ ఎమ్మెల్సీ కోదండరాంను నివాసం హైద రాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు.

సతీష్‌బాబును విమర్శించే హక్కులేదు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబును విమర్శించే నైతిక హక్కు ఎవరికి లేదని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల సమ్మయ్య గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను, ఎప్పుడూ గౌరవంగానే చూస్తారు తప్ప ఎన్నడూ పరోక్షంగా ప్రత్యక్షంగా విమర్శించలేదన్నారు. కానీ కొంతమంది కాంగ్రెస్ నాయకులు తప్పుగా అర్థం చేసుకొని మిడిమిడి జ్ఞానంతో, సతీష్ బాబులు గ్రామాల్లో తిరుగనివ్వమని ప్రెస్ మీట్ లు పెడుతున్నారు అన్నారు. ఈ సమావేశంలో సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, ఎంపీటీసీలు యశోద రాజేశ్వరరావు, చెవుల కొమరయ్య టిఆర్ఎస్ నాయకులు వినయ్ గౌడ్, రాజ్ కుమార్, అల్లకొండ రాజూ , బోల శ్రీనివాస్, లోకి సూరయ్య, సుమన్, మైకేల్, రాజయ్య, తదితరులు ఉన్నారు.

పొదుపు చేయండి ధీమాగా జీవించండి

నవతెలంగాణ-ఆత్మకూరు

పొదుపు చేయండి ధీమాగా ఉండండి అని చేయూత పురుషుల పొదుపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నీల రవీందర్ అన్నారు. సోమవారం మండలంలోని హౌజుబుజుర్గు గ్రామంలో చేయూత పురుషుల పొదుపు సంఘం ప్రథమ వార్షిక మహాసభ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో సంఘ అధ్యక్షులు నీల రవీందర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐఓబి బ్యాంకు ఆత్మకూరు శాఖ మేనేజర్ రాధాకష్ణ, బొడిగే రాంబాబు, సయ్యద్‌వలీ, సయ్యద్ మౌలా, షేక్ అఫ్జల్, గుండేబోయిన రాజు, నీలం కుమార్, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

అర్హులైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిట్టపల్లి సతీష్ సోమవారం తెలిపారు. ఓటర్ నమోదుకు ఫిబ్రవరి 6 వరకు తుది గడువు ఉందని తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కమలాపూర్

మండల కేంద్రానికి చెందిన గాజుల రాజేందర్ టీ స్టాల్ నడుపుకుంటూ కుటుంబ జీవన సాగించేవారు. ఇటీవలే అనారోగ్యంతో రాజేందర్ అకాల మరణం చెందడంతో బిఆర్ఎస్ నాయకులు స్వర్గం రవిలు రూ.5 వేల లు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మెండు రాధిక రమేష్, పద్మశాలి కుల సంఘం ప్రధాన కార్యదర్శి పులికంటి రాజేందర్, కోశాధికారి పత్తిపాక మురళి,మెరుగు శివానందం,అశోక్, మణికంఠ, కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

వాడివేడిగా మండల సర్వసభ్య సమావేశం

- వెంటనే బిల్లులు చెల్లించాలని సర్పంచ్‌ల డిమాండ్
- సర్పంచ్‌ల పదవీకాలం పొడిగించాలని తీర్మానం



నవతెలంగాణ-కమలాపూర్

తెలంగాణ రాష్ట్రంలో సర్పంచుల పదవీకాలం ఈనెల 31న ముగియనుండడంతో పదవి కాలం పొడగిస్తారా లేక ఎన్నికల నిర్వహిస్తారో తేల్చుకోవాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తడక రాణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాల సర్పంచులు వారి సమస్యలను వివరించారు. సర్పంచ్‌లు తమపదవి కాలంలో పలు అభివృద్ధి పనులు పూర్తి చేసినా, కానీ అభివృద్ధి పనుల బిల్లులు ఇప్పటివరకు రాలేదని వెంటనే బిల్లులు చెల్లింపునకు సహకరించాలని ఎమ్మెల్యే ను, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పెండ్యాల రవీందర్ రెడ్డి కోరారు. మండలంలోని, వ్యవసాయ శాఖ, విద్యుత్ శాఖ, విద్యాశాఖ,మిషన్ భగీరథ నీటిపారుదల, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఐసిడిఎస్, గ్రామీణ పేదరిక నిర్మూలన, గ్రామీణ అభివృద్ధి, రోడ్డు సాంఘిక సంక్షేమ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, రోడ్డు రవాణా, నిత్యావసర సరుకుల కంపెనీ, వివిధ శాఖల అధికారులు, వారి వారి నివేదికలను సమావేశంలో సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ మొన్న గణతంత్ర దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సర్పంచుల పదవీకాలం పొడిగించాలని డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు గురికావద్దని, ప్రభుత్వ ఉద్యోగులు అధికారులు అందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించే సమయానికి సమస్యలన్నిటిని పిన్ చేసి తన దృష్టికి తీసుకురావాలన్నారు.

నియోజకవర్గంలోని రైతులు ఇబ్బంది పడకుండా చివరి ఆయకట్టు వరకు నీళ్ల చాలా అధికారులు దృష్టి సారించాలని అన్నారు. రైతులకు ఏదైనా ఇబ్బందులు తలెత్తే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. సర్పంచుల పదవీకాలం ముగియకముందే గ్రామ కార్యాలయాలను ప్రారంభించాలని, ఇన్చార్జి మంత్రి నిర్ణయం తీసుకొని వెంటనే వాటి ప్రారంభోత్సవానికి అంగీకరిస్తే బాగుంటుందని అన్నారు. ఈనెల 31న సర్పంచుల పదవీకాలం ముగుస్తుందని గ్రామపంచాయతీలో భవనాలు ప్రారంభోత్సవానికి మంత్రి సహకరిస్తే సర్పంచుల కల కూడా నెరవేరుతుందని అన్నారు. 200 యూనిట్లలోపు కరెంటు వాడుకుంటున్న ఎవరైనా సరే బిల్లు కట్టకుండా ఉండాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రితోపాటు మంత్రి కూడా బిల్లు కట్టవద్దని చెప్పిన వీడియో కూడా ఉందని ఎవరైనా విద్యుత్ విభాగం అధికారులు ఇబ్బందులకు గురి చేస్తే ఆ వీడియో చూపించాలని అన్నారు. వినకపోతే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. విద్యుత్ బిల్లుల విషయంలో కూడా అధికారులు ప్రజలను ఇబ్బంది పెట్ట కూడదని విజ్ఞప్తి చేశారు.అలాగే సర్పంచుల పదవీకాలం ముగియడంతో వారిని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఘనంగా సన్మానించారు.

ఈ సమావేశంలో జెడ్పీటీసీ కళ్యాణి లక్ష్మణరావు, తహశీల్దార్ మాధవి, ఎంపీడీవో బాబు, ఎంపీ ఓ విమల, మండల విద్యాధికారి రామ్ కిషన్ రాజు, , వివిధ విభాగాల్లోని అధికారులు, పిఎస్ సిఎస్ చైర్మన్ సంపత్ రావు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎర్రోజు పద్మజకు ఉత్తమ సంక్షేమాధికారి అవార్డు



నవతెలంగాణ-హన్మకొండ

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ బాలికల వసతిగృహం సంక్షేమాధికారిణి ఎర్రోజు పద్మజకు 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఉత్తమ అవార్డును ప్రదానం చేశారు. తన వృత్తిలో నిబద్ధతతోపాటు విద్యార్థినుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచినందుకు, పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించడానికి చేసిన కృషికి ఫలితంగా ఆమెకు ఈ అవార్డు లభించింది. పద్మజ గతంలో శంకరపట్నం, రామగుండం హాస్టల్స్ లోనూ పనిచేశారు. అలాగే వీణవంక, హుజురాబాద్ హాస్టల్స్‌కు ఇన్‌చార్జిగా కూడా పనిచేశారు. ఎక్కడ ఉద్యోగ బాధ్యతల్లో ఉన్నా అక్కడ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. విద్యార్థినుల ఆటాపాటల్లో రాణించేలా, పేద విద్యార్థులకు అన్నీ తానై చూసుకోవడంలాంటి నిస్వార్థ సేవలందించారు. నిస్వార్థ సేవలందించి వారిని చదువులో ప్రోత్సహిస్తూ లక్ష్యానికి అనుగుణంగా ముందుకు వెళ్లడానికి కృషి చేశారు. ఎర్రోజు పద్మజ వృత్తి సంక్షేమాధికారి అయినప్పటికీ ప్రవృత్తి గానమని చాలా మందికి తెలుసు. ఎన్నో తెలుగు, హిందీలో వేలాది పాటలు పాడి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇటీవల లిమ్కా బుక్ ఆఫ్ రికార్డును కూడా సొంతం చేసుకున్నారు. మరెన్నో ఆర్కెస్ట్రా ప్రోగ్రామ్స్‌లోనూ, స్టేజీ షోలు, కచేరీల్లో పాల్గొని తనగానంతో అందరి హృదయాల్లో పాటల మధురస్మృతిని పంచారు. పద్మజకు స్టార్‌మేకర్‌లో వేలాది మంది ఫాలోవర్స్ ఉన్నారు. నేటి సమాజంలో ఒకపనిని చేయాలంటే ఎన్నోసవాళ్లు ఎదురవుతున్న తరుణం. అలాంటిది సక్సెస్‌ఫుల్ సంక్షేమాధికారిగా పేరు తెచ్చుకోవడమే గాక మంచి గాయనిగా గుర్తింపు రావడం నిజంగా ఆమె విద్యార్థినుల పట్ల చేసిన, చేస్తున్న కృషిని అభినందించొచ్చు. వృత్తిలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఉమ్మడి ఏపీలో అప్పటి కరీంనగర్ జిల్లాలో మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ప్రస్తుతానికి ఇది రెండవది. తన గానామృతానికి వచ్చిన అవార్డులైతే కోకొల్లలు. విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ వారిని వార్డెన్‌లా కాకుండా సొంత తల్లిలా చూస్తూ, వారి ఎదుగుదలకు కృషి చేస్తున్న పద్మజకు అభినందనలు తెలుపుతూనే ఆమె మరెన్నో అవార్డులు అందుకోవాలని కోరుకుందాం.

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

- సీఐటీయూ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు టి.ఉప్పలయ్య
- సీఐటీయూ బహిరంగ సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కాజీపేట

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ హనుమకొండ జిల్లా అధ్యక్షులు టి.ఉప్పలయ్య డిమాండ్ చేశారు. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ ఆల్ ఇండియా వర్కింగ్ కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలని సీఐటీయూ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ వాల్‌పోస్టర్‌ను సోమవారం కాజీపేట మున్సిపాలిటీ కార్యాలయం, మడికొండ, బాపూజీ నగర్ చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పలయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు రూ.26వేలు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ ఆల్‌ఇండియా వర్కింగ్ కమిటీ సమావేశాలు జనవరి 31 నుండి ఫిబ్రవరి 3 వరకు హనుమకొండ జిల్లాలోని పబ్లిక్ గార్డెన్ నందుగల నేరెళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో నిర్వహిస్తుండగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాసీఐటీయూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ బీవీ.రాఘవులు, సీఐటీయూ ఆల్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ కే హేమలత, ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి తపన్ సేన్, రాష్ట్రఉపాధ్యక్షులు సాయిబాబా, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర అధ్యక్షులు రాములు, జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఉప్పలయ్య రాగుల రమేష్ పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమానికి ముందు హన్మకొండ వేయి స్తంభాల దేవాలయం నుండి పబ్లిక్ గార్డెన్ వరకు కార్మిక ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు, బహిరంగ సభలో నాలుగు రోజుల పాటు దేశంలోని అసంఘటిత, సంఘటిత కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సామాజిక ఆర్థిక సమస్యలపై సుదీర్ఘమైన చర్చలు జరిపి సమస్యల పరిష్కారం కొరకు తీసుకోవలసిన విషయాలను గురించి చర్చించడం జరుగుతుందని, ఎనిమిది గంటల పని దినం, కార్మిక చట్టాలను రక్షించుకోవడం, కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను రద్దుచేయడం, దేశవ్యాప్తంగా కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ కార్మికులకు రూ.26వేల కనీస వేతన సాధన కొరకు సిఐటియు ఆధ్వర్యంలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని రాజీలేని పోరాటాల నిర్వహిస్తూ కార్మిక హక్కుల పరిరక్షణ కార్మిక వ్యతిరేకి బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుల ధర్మరాజు, సీఐటీయూ మున్సిపల్‌యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ కార్మికులకు పరికరాలివ్వాలి : సీఐటీయూ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ మహానగరములో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుధ్యకార్మికులకు చీపుర్లు, చలికోట్లు, గ్లౌజులు, చెప్పులు, నూనెలు, సబ్బులు, గడ్డపారలు, పారలు వెంటనే అందచేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, టిఎమ్మార్పీఎస్ మున్సిపల్ యూనియన్‌ల ఆధ్వర్యంలో హనుమకొండలోని 55, 56 మున్సిపల్ డివిజన్లలో మున్సిపల్ వార్డు ఆఫీసుల ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ నా యకులు వేల్పుల ధర్మరాజు, టీ.ఉప్పలయ్యలు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు అక్టోబర్ నెలలో జీడబ్ల్యుఎంసీ కమిషనర్‌ని కలిసి చీపుర్లు, చెప్పులు, యూనిఫామ్ లు, గడ్డపారలు, పారలు రక్షణ పరికరాలు వెంటనే ఇవ్వాలని, మెమోరండం ఇవ్వడం జరిగింది. మూడు నెలలు గడిసిపోయినప్పటికీ ఇంతవరకు తెప్పించకపోవడం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమేనని విమర్శించారు.

వెంటనే ఇప్పటికైనా తెప్పించని ఎడల ఈ రెండు సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని స్తంభింప చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో ముస్నంగి రఘు, గురుపట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.


ముదిరాజ్ కుటుంబానికి చేయూత



నవతెలంగాణ ధర్మసాగర్

ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ముదిరాజ్ కుటుంబానికి చేయూత నందించారు. మండలంలోని తాటికాయల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో పెసరు రాజయ్య మృతి చెందారు. ఈ సందర్భంగా ఆదివారం మెపా బాధ్యులు బాధిత కుటుంబానికి నగదు, 50 కేజీలుబియ్యం, నెలకుసరిపడా నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా మృతుడి భార్య భాగ్యలక్ష్మి సహకారం అందించిన మెపా బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సింగారపు రామకష్ణ, కనుకుంట్ల రవి, అంబటి కుమార్, అమ్మగారి శ్యాం సుందర్, సింగారపు మహేష్ కుమార్, సాధినేని సదా శ్రీను, దువ్వ దిలీప్, స్థానిక ముదిరాజ్ కులపెద్దలు పెసరు బొందయ్య, రాజు, మునిగాల బాలరాజు, పెసరు మోహన్, లింగంలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-దామెర

దామెర మండలంలో పులుకుర్తి జెడ్‌పిఎస్ఎస్ పాఠశాలలో 2003-2004. 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ప్రధానోపాధ్యాయు నీ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించడం జరిగినది. సుమారు రెండు దశాబ్దాల తర్వాత వేరువేరు ప్రాంతాలలో స్థిరపడి వత్తిరీత్యా అనేక వత్తులలో లీనమై ఆత్మీయ సమ్మేళనం ద్వారా పూర్వ మిత్రులు ఒక వేదిక గా వారి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్య ద్వారానే సర్వమాన వాలి మనుగడ కొనసాగుతుందని ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసించి అనేకమంది ఉన్నతమైన స్థానంలో ఉన్నారని వారు గుర్తు చేసుకున్నారు.

కన్నుల పండుగగా జరిగిన ఈ సమ్మేళనంలో సుమారు 50 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులను శాలువాలతో ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జి కుమారస్వామి, ఏ కుమారస్వామి, సత్యనారాయణ, సంపత్ కుమార్, అజయ్ బాబు, రవీందర్, ప్రణతి, విద్యావతి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా రియల్ ఎస్టేట్ అధ్యక్షులుగా మందడి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మందడి శ్రీనివాస్ రెడ్డి జిల్లా రియల్ ఎస్టేట్ అధ్యక్షులుగా ఎన్నికవడం అభినందనీయమని మండల రియల్ ఎస్టేట్ అధ్యక్షులు కారుపోతుల సత్తయ్య అన్నారు.ఆదివారం జనగామ పట్టణంలో నిర్వహించిన జిల్లా అధ్యక్ష ఎన్నికల్లో మందడి శ్రీనివాస్ రెడ్డి అధిక మెజార్టీతో విజయం సాధించారన్నారు. ఈ సందర్భంగా మండల రియాల్టర్ల సంఘం తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రియాల్టర్‌లు మహ్మద్ జాకీర్, మొల్గూరి యాదగిరి, మహ్మద్ షబ్బీర్, ఇరుకుల సతీష్, శ్రీను, మర్రిపెల్లి యాకయ్య, గుండు సుధాకర్, మర్రిపెల్లి సతీష్, కొంగ సతీష్, జక్కుల గంగరాజు, పులిగిళ్ల వెంకన్న, రాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
నవ్య తెలుగు దినపత్రిక
3
జనగామ
మంగళవారం | జనవరి 30, 2024 | www.navatelangana.com

గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జిల్లా గ్రంథాలయాల అభివృద్ధికి తగిన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షిక 2024-25 బడ్జెట్‌కు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ మేరకు మొబైల్ లైబ్రరీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ పాఠశాలలో మొబైల్ లైబ్రరీల ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. దీంతో విద్యార్థులకు పుస్తక పఠనం అలవరుతుందని ఆయన వివరించారు. చిన్నారుల మానసిక వికాసం మరింతగా పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీపీఓ రంగాచారి, డీఈఓ రాము, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం, వీవీప్యాట్‌ల వినియోగంపై విస్తృత ప్రచారం : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఈవీఎం, వీవీప్యాట్‌ల వినియోగంపై జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం కల్పిస్తున్నట్లు కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఈవీఎం, వీవీ ప్యాట్ల అవగాహన కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించడం పౌరుల హక్కు అని, అలాగే ఈవీఎం యంత్రాలు, వీవీ ప్యాట్ల ద్వారా ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలనే దానిపై అవగాహన కలిగి ఉండడం చాలా అవసరం అన్నారు. అవగాహన కోసం కలెక్టరేట్, ఆర్డీవో, స్టేషన్‌ఘన్పూర్, పాలకుర్తి తహసిల్దార్ కార్యాలయంల్లో అవగాహన కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా ప్రజలు ఈవీఎం, వీవీ ప్యాట్ల ద్వారా ఓటు వేసే విధానంపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేష్ కుమార్, ఈవో రవీందర్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ 13వ వార్డు కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ 13వ వార్డు కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు వార్డు, అనుబంధ కమిటీలను ఎన్నుకోవాలని అధిష్టానం చేసిన సూచన మేరకు స్థానిక ధర్మకంచలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ఎన్నిక నిర్వహించారు. వార్డు కమిటీ అధ్యక్షులుగా మిద్దెపాక స్టాలిన్, ప్రధాన కార్యదర్శిగా పిట్టల భాస్కర్,యూత్ అధ్యక్షులుగా చింతల సాయి, ప్రధాన కార్యదర్శిగా గొంగళ్ల సాయి చరణ్, వార్డు మహిళా అధ్యక్షులుగా తిప్పారపు స్వప్న, ప్రధాన కార్యదర్శిగా కళ్యాణం సంజన, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా గొర్రె ఉమేష్, ప్రధాన కార్యదర్శిగా నాగిళ్ల శీను, బీసీసెల్ అధ్యక్షులుగా దుస్స నరేష్, ప్రధాన కార్యదర్శిగా చెరుకు శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షులుగా ఎండి ఖాదర్ షరీఫ్, ప్రధాన కార్యదర్శి సలీం, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులుగా మారపాక సిద్దు, ప్రధాన కార్యదర్శిగా వంగపల్లి నందు, ఐఎన్‌టియుసి అధ్యక్షులుగా నాగిళ్ల రాజు, ప్రధాన కార్యదర్శిగా నమిల యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణ ఎన్నికల పరిశీలకులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు సత్యనారాయణ రెడ్డి, మేడె శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, ఆలేటి సిద్ధిరాములు, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదపాక రామచందర్, రంగు రవి, పిట్టల సతీష్, జలగం పరుశురాములు, తదితరులు పాల్గొన్నారు.



జీఎంపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-జఫర్‌గడ్

గొర్రెల, మేకల పెంపకదారుల సంఘం నూతన క్యాలెండర్‌ను సోమవారం పోలీస్‌స్టేషన్లో ఎస్సై మహేందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా కమిటీ సభ్యుడు ఎక్కల రాజ బీరయ్య, జఫర్గడ్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మండలాధ్యక్షుడు కత్తుల రాజు, ఉపాధ్యక్షుడు గజ్జి రాజు, మాజీ అధ్యక్షులు జిల్లెల్ల రవి, నల్లబోయిన రాజు, మంచాల అనిల్, కుమారస్వామి, కొడారి నాగరాజు, నల్లబెట్ల కుమార్, సహాయ కార్యదర్శి నక్క మల్లేష్, కార్యదర్శి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు రైతుబంధు విడుదల చేయాలి

- ఈర్ల రాజు, సింగిల్ విండో డైరెక్టర్

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సుమారు రెండు నెలలు కావస్తున్నప్పటికీ ఇంతవరకు అర్హులైన రైతులందరికీ రైతుబంధు అందలేదని ఎల్లరాయిని తొర్రూరు సింగిల్ విండో డైరెక్టర్ ఈర్ల రాజు విమర్శించారు. ఇప్పటికైనా నత్త నడకగా సాగుతున్న రైతుబంధును రైతులందరికీ అందే విధంగా తగు చర్యలు చేపట్టాలని వారు కోరారు. రేషన్ కార్డులను గ్రామ సభల్లో అర్హులైన వారందరికీ కార్డులు అందించాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-దేవరుప్పుల



మండలంలోని మొన్నహడ్ గ్రామానికి చెందిన నాంచారి సోమయ్య వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై హైద్రాబాద్‌లోని ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొంది తన సొంత గ్రామం మన్‌పహాడ్‌కు సోమవారం రాగా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మన్‌పహాడ్ గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు జోగు యాకన్న, మాజీ సర్పంచ్ పారిపెల్లి శ్రీను, సీతా మల్లయ్య, జోగు మల్లయ్య, జోగు ఉప్పన్న, దావుల యాకన్న, కదారి శేఖర్, జోగు సోమయ్య, చింతకింది కొండయ్య చింతకింది యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రం చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త బీరకాయ చిన్న సోమయ్య ఇటీవల మృతి చెందగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వి రెడ్డి పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల బియ్యం, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆ కుటుంబానికి కాంగ్రెస్ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రవీందర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వెంకన్న, కాంగ్రెస్ నాయకులు గఫూర్, అనిల్, వెంకన్న రవీందర్, ఉప్పలయ్య సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



మతిభ్రమించి మాట్లాడుతున్న మాజీ మంత్రులు

- కేసీఆర్ మెప్పు కోసమే కాంగ్రెస్ పై విమర్శలు
- పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతు
- కాంగ్రెస్‌ను విమర్శిస్తే తరిమికొడతాం
- నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



కేసీఆర్ మెప్పు పొందేందుకు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు మతిభ్రమించి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివారం పాలకుర్తిలో బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన ఓదార్పు సభలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడాన్ని వారు ఖండించారు. పాలకుర్తి సింహం అని గొప్పలు చెప్పుకుంటున్న దయాకర్ రావుకు ప్రజలు గుణపాఠం చెప్పారని, ఓటమిని జీర్ణించుకోక కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగిన చందంగా ఉందని ఎద్దేవా చేశారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవమానాలు ఎదుర్కొన్న స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రగల్భాలు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. ఓదార్పు సభలో ఓదార్చాల్సింది పోయి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విస్మరించడం దిగజారుడు చర్యలకు నిదర్శనం అన్నారు. సింహంగా గొప్పలు చెప్పుకుంటున్న ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నుండి పారిపోవడం ఖాయమన్నారు. రాబోవు పార్లమెంటు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు బుద్ధి చెబుతారని, అడ్రస్ గల్లంతవుతుందని స్పష్టం చేశారు. ప్రజలు ప్రతిపక్షంగా ఉండాలని తీర్పు ఇచ్చినప్పటికీ, ఓటమిని జీర్ణించుకోలేక ప్రజాదరణ పొందుతున్న సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ 50 రోజుల పాలనలో సీఎం రేవంత్ రెడ్డి 6 గ్యారంటీల్లో మూడింటిని అమలు చేశారని తెలిపారు. బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించారని, కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు మాని విశ్రాంతి తీసుకోవాలని హితవు పలికారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరేందుకు సిద్ధంగా ఉన్నారని, దీంతో బీఆర్ఎస్ కేరాఫ్ అడ్రస్ గల్లంతు అవుతుందని. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే ఊరుకునేది లేదని, కాంగ్రెస్ కార్యకర్తల చేతుల్లో శిక్షకు గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, మండల కాంగ్రెస్ ఇన్చార్జి హనుమాండ్ల తిరుపతి రెడ్డి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, పాలకుర్తి ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల, పాలకుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్, అనుబంధ సంఘాల నాయకులు లావుడియా భాస్కర్ నాయక్, బైకాని ఐలేష్ యాదవ్, గాదెపాక భాస్కర్, మాదాసు హరీష్ గౌడ్,మాజీ సర్పంచులు పోగు శ్రీనివాస్, పసులాది వెంకటేష్, మాజీ ఎంపీపీలు కారుబోతుల శ్రీనివాస్ గౌడ్, గద్దం యాక సోమయ్య, సీనియర్ నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, పాలెపు సత్తయ్య, కామారపు సునీల్, ఎండి యాకూబ్, పెనుగొండ రమేష్, నీరటి చంద్రయ్య, గాదెపాక ఎల్లయ్య, బండిపెల్లి మనమ్మ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్ తో కలిసి 19 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య స్పష్టం చేశారు. గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టరేట్లోని ప్రజావాణి మందిరంలో అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేష్ కుమార్, రోహిత్ సింగ్‌లతో కలిసి సోమవారం ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. లింగాలగణపురం మండలం కుందారం గ్రామానికి చెందిన ఐలయ్య తన భూమి తగాదాలను పరిష్కరించాలని దరఖాస్తు చేసుకున్నారు. జనగామకు చెందిన ఎండి ఇమ్రాన్ విద్యాశాఖకు సంబంధించిన ఉపాధి కల్పనకు అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. స్టేషన్‌గణపురం మండలానికి చెందిన గడె చిట్టిబాబు మీ-సేవ మంజూరు చేయాలని కోరారు. రఘునాథపల్లి మండల కేంద్రానికి సందీప్ సదరం సర్టిఫికెట్ ఇప్పించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా 64 దరఖాస్తులను ఆయన స్వీకరించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల గురించి ఆరా తీశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి అధికారి తన కార్యాలయ సిబ్బంది చేత గ్రాడ్యుయేట్ ఓటర్‌గా నమోదు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో అనిల్ కుమార్, ఆర్డీవోలు మురళీకృష్ణ, రామ్మూర్తి, డిఆర్‌డిఓ మొగులప్ప, సిపిఓ ఇస్మాయిల్, డిపిఓ రంగాచారి, జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, కలెక్టరేట్ ఏవో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేద్దాం

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



ప్రజా ప్రతినిధులు, అధికారులంతా సమన్వయంతో పనిచేసి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి కందుల రేఖ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీహరి పాల్గొని మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. మండల సభకు పూర్తి సమాచారంతో రాని అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. విది నిర్వహణలో అధికారులు అంకిత భావంతో పనిచేయాలన్నారు. ఇకముందు జరగబోయే సర్వసభ్య సమావేశానికి పూర్తిసమాచారంతో రావాలని అన్నిశాఖల అధికారులను ఆదేశించారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు మెరుగైన వైద్యం అందించి ప్రసూతి సంఖ్యను పెంచాలన్నారు. సర్పంచుల పదవీకాలం పూర్తి అవుతున్నందున ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకపోవడంవలన అభివృద్ధి అంతంత మాత్రమే జరిగే అవకాశం ఉందన్నారు.ఏదేమైనా నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తామన్నారు. గతప్రభుత్వం పల్లెలను ఎంతో అభివృద్ధి చేసిందని, సర్పంచులు పదవి లేకున్నా ప్రజల మధ్యన ఉంటూ వారి సమస్యలు పరిష్కరించిన యెడల ఎప్పుడో ఒకసారి మళ్లీ అవకాశం వస్తుందన్నారు. అన్ని శాఖల అధికారులు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలన్నారు. దేవాదుల వల్ల రెండు పంటలకు సాగునీరందుతుందని, వరిధాన్యం పండించుటలో ఉమ్మడి జిల్లాలోనే నియోజకవర్గం మొదటి స్థానంలో ఉందన్నారు. వ్యవసాయాధికారులు గ్రామాల్లో రైతులకు అందుబాటులో ఉంటూ రైతులను నేరుగా వారి సమస్యల పరిష్కరించేందుకు మరింత కృషి చేయాలన్నారు. నీటిపారుదల వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైందన్నారు. అధికారులకు వాళ్లకు తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని అధికారులు నిజాయితీతో పని చేయాలన్నారు. పదవి కాలం పూర్తవుతున్న సర్పంచులు చేసిన పనులకు అధికారులు వెంటనే రికార్డు చేయించి బిల్లులు వచ్చేలా పని చేయాలన్నారు. అనంతరం పదవికాలం ముగుస్తున్న సర్పంచులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఎంపీడీవో శ్రీధర్ స్వామి, తహసిల్దార్ వెంకటేశ్వర్లు,సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలు విజయవంతం చేయండి : టీపీటీఎఫ్

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ పిలుపు నిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో విద్య వైజ్ఞానిక మహాసభల వాల్ పోస్టర్‌ను విద్యాశాఖ నోడల్ అధికారి పోతుగంట నర్సయ్యతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఫిబ్రవరి11,12 తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో గల నయా బజార్ స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నామని తెలిపారు. సభలకు అతిథులుగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క హాజరవుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డి.వెంకటేశ్వర్లు. మండల ప్రధాన కార్యదర్శి పి.వెంకటనర్సయ్య,సంఘ నాయకులు ఎస్.శేషగిరిరావు, ఇందిరా, షాహీ సుల్తానా, ఏ.దయాకర్ రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మరో పోరాటానికి సిద్ధం కావాలి : చంద్రశేఖర్


నవతెలంగాణ-పాలకుర్తి

బహుజనులకు రాజ్యాధికారం కోసం బహుజనులందరూ మరో పోరాటానికి సిద్ధం కావాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మడిపడక చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో నియోజకవర్గస్థాయి నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారమే ధ్యేయంగా బహుజనులు ఉద్యమించాలన్నారు. అనంతరం నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకున్నారు. పాలకుర్తి నియోజకవర్గం నూతన అధ్యక్షులు పడమటింటి భాస్కర్, ఉపాధ్యక్షులుగా కోతి సుధాకర్, ఈదునూరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జాటోత్ ప్రకాష్, కోశాధికారిగా చింత ప్రసాద్, కార్యదర్శిగా రాంపాక అనిల్, బివిఎఫ్ కన్వీనర్‌గా గుండె పర్శరాములను ఎన్నుకున్నారు.

జనరల్ కౌన్సిల్ అడ్డుకోవడం అప్రజాస్వామికం

- పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతకాని రాకేష్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



భద్రాచలం పట్టణ కేంద్రంలో పీడీఎస్‌యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిర్మాణ జనరల్ కౌన్సిల్‌ను అడ్డుకోవడం అప్రజాస్వామికమని పీడీఎస్‌యూ రాష్ట్రఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్ అన్నారు. మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ సుమారు ఐదు దశాబ్దాలుగా విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం, ఒక ప్రజాస్వామిక పద్ధతిలో పోరాటం చే స్తున్న పీడీఎస్‌యూ విద్యారంగ సమస్యలు చర్చించుకోవడం కోసం జిల్లా నిర్మాణ జనరల్ కౌన్సిల్ నిర్వహించుకుంటుంటే అడ్డుకోవడం దుర్మార్గమని, ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు.నాటి ప్రభుత్వాలు నిరంకుశంగా, నియంతృత్వ పాలన చేశారని, నేటి పాలకులు కూడా అదే వైఖరిని కొనసాగిస్తున్నాయని వారు విమర్శించారు.ఒక ప్రజాస్వామికంగా,శాంతియుతంగా హాల్ మీటింగ్ నిర్వహించుకునే హక్కు లేదా అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామిక పద్ధతిలో పాలన కొనసాగించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో సురేష్, ఉపేందర్, ఆకాష్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గార్ల



మండలంలోని కోట్యానాయక్ తండాకు చెందిన భూక్య నర్సింగ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ధనియాకుల రామారావు మృతుడి కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం అందించారు. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్నెపల్లి సైదయ్య, వెంకన్న, జె.సోబ్యా ప్రసాద్, సురేష్, అమిర్, కొండల్ రెడ్డి, నరేష్, శ్రీను, వస్యా, బాబులాల్ పాల్గొన్నారు.



సమన్వయంతో అభివృద్ధి చేసుకోవాలి : కడియం

- సర్పంచులకు ఘనంగా సన్మానం

నవతెలంగాణ-లింగాలఘనపురం

ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి గ్రామాలను అభివృద్ధి చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలోని సర్వసభ్య సమావేశం ఎంపీపీ చిట్ల జయశ్రీ అధ్యక్షతన నిర్వహించారు. సర్పంచుల పదవీ కాలం ముగుస్తుండడంతో వారికి హార్దిక శుభాకాంక్షలు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. విధి నిర్వహణలో అధికారులు అంకిత భావంతో పనిచేయాలన్నారు. లింగాలఘనపురం మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని మండల విద్యాశాఖ అధికారులను సూచించారు. మండల స్థాయి అధికారులంతా విస్తృతంగా క్షేత్రస్థాయిలో పర్యటించి, పూర్తి సమాచారంతో ఉండాలని సూచించారు. లింగాలఘనపురం మండలంలో 27 వేల ఎకరాలకు వచ్చే ఖరీఫ్ పంటకు సాగు నీటిని అందించాలని అధికారులను ఆదేశించారు. పదవి ముగియనున్న సర్పంచులను ఘనంగా సన్మానించారు. వివిధ శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, సర్పంచులు గణపతి, విజయమనోహర్, స్వరూపరాణి, భాస్కర్, విజయ, స్రవంతి, కృష్ణ, శ్రీధర్, మల్లేశం, సుగుణ, భవాని, దేవేంద్ర, జయ, ఈరమ్మ, సత్యనారాయణ, చిన్నయాదమ్మ శ్వేత, లక్ష్మీ, శ్రీపాల్ రెడ్డి, రాజు, వాణి, ఎంపీటీసీలు భిక్షపతి, కిరణ్ కుమార్, కృష్ణవేణి, మాధవి, మంగమ్మ, రజిత, రాజిరెడ్డి, నర్సయ్య, సోమలక్ష్మి, మండల కో-ఆప్షన్ సభ్యులు, ఎంపీడీఓ సురేందర్, ఎమ్మార్వో వినయలత, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఫిబ్రవరి 16 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. సోమవారం సీపీఎం కార్యాలయంలో సీఐటీయూ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం మండల సమావేశం ఇంజ ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఫిబ్రవరి 16వ తలపెట్టిన దేశవ్యాప్త కార్మికుల సమ్మెను భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కేంద్రలో బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్పొరేట్ మతతత్వ విధానాలను అవలంభిస్తూ ప్రజలపై కార్మికులపై రైతుల పైన అనేక భారాలు వేస్తూ కార్మిక వ్యతిరేక రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ మండల కార్యదర్శి అన్న బోయిన రాజు, హమాలీ కార్మికులు ఆలేటి సిద్ధిరాములు, బోడపట్ల బాలరాజు, నాయకులు పర్వతం, నరసింహులు, మానేపల్లి లక్ష్మణ్, భవన కార్మికులు బుర్రి సుధాకర్, గంధమల్ల మనోహర్, మనీరాజు కార్తీక్, అమ్ములు పాల్గొన్నారు.

విద్యార్థులు మూఢ నమ్మకాలను నమ్మొద్దు

- జనవిజ్ఞాన దర్శిని

నవతెలంగాణ-జనగామ

విద్యార్థులు మూఢనమ్మకాలను నమ్మొద్దని డాక్టర్ కల్నాల్ బిక్షపతి, జనవిజ్ఞానదర్శిని వ్యవస్థాపకులు రమేష్‌లు అన్నారు. ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఏకశిలా డిగ్రీకళాశాలలో నిర్వహించిన సైన్సు యూసేజ్ కార్యక్రమం ద్వారా మూఢనమ్మకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ముఢనమ్మకాలను నమ్మవద్దన్నారు. ప్రతీదీ సైన్సుతోనే కూడుకొని ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది మూఢనమ్మకాల వలన అనేక విధాలుగా నష్ట పోతున్నారన్నారని, సైన్సు అభివృద్ధి చెందడంలో విద్యార్థుల పాత్ర కీలకం అన్నారు. జన విజ్ఞాన దర్శిని నెల రోజుల పాటు రాష్ట్రంలో సైన్సు సబరాలు నిర్వహిస్తుందని, విద్యార్థులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ సాదిక్ అలి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం, ప్రజా కళాకారుడు సాంబరాజు యాదగిరి, కళాశాల ప్రిన్సిపాల్ మల్లిఖార్జున,జనవిజ్ఞానదర్శిని సభ్యులు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు యకన్న తరుణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

జనగామలో రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలు

- జేవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.శ్రీనాథ్

నవతెలంగాణ-జనగామ

జనగామ వేదికగా ఫిబ్రవరి 9,10,11 తేదీలలో రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలు నిర్వహించనున్నట్లు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.శ్రీనాథ్ తెలిపారు. సోమవారం జనగామ జిల్లా జనవిజ్ఞాన వేదిక ముఖ్య కార్యకర్తల సమావేశం జేవివిజిల్లా అధ్యక్షులు మర్రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శ్రీనాథ్ పాల్గొని మాట్లాడుతూ ప్రజలకోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్, స్వావల్లంబన కోసం సైన్స్ అనే లక్ష్యాలతో జనవిజ్ఞాన వేదిక పనిచేస్తుందన్నారు. విద్యార్థులలో శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించడానికి ప్రతి ఏటా నిర్వహించే రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలకు జనగామ జిల్లా ఆతిథ్యం ఇస్తుందని తెలిపారు. మూడు రోజులలో సైన్స్ సెమినార్లు,సైన్స్ స్టాల్స్, సైన్స్ ఎక్సిబిషన్, శాస్త్రవేత్తలతో ముఖాముఖి, సైన్స్ కార్నివాల్, మ్యాజిక్ ప్రదర్శనలు వుంటాయని తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి విద్యార్థులు, గైడ్ టీచర్స్, శాస్త్రవేత్తలు, ఇంద్రజాల ప్రదర్శకులు, జెవీవీ ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. అందరికి 3 రోజులపాటు వసతి సౌకర్యాన్ని కల్పించనున్నట్లు శ్రీనాథ్ తెలిపారు. ఈ సమావేశంలో జేవీవీ జనగామ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మర్రెడ్డి, రవీందర్ మాట్లాడుతూ 3 రోజుల సంబరాలను విజయవంతం చేయడానికి జనగామ జిల్లా సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల శ్రీనివాస రావు, ప్రతినిధులు రసాల బాలరాజు, శోభన్ రెడ్డి, చంద్రశేఖర్ రావు, శ్రీనివాస చారి కృష్ణమూర్తి గూడెల్లి కృష్ణ లక్ష్మణ్ జీ తదితరులు పాల్గొన్నారు.



అసంపూర్తి పనులను పరిశీలించిన హైవే అధికారులు

'నవతెలంగాణ' వార్తకు స్పందన

నవతెలంగాణ-గూడూరు

నేషనల్ హైవే 365 రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్న జాప్యంపై **'నవతెలంగాణ'** పత్రికలో **'అసంపూర్తిగా హైవే పనులు'** అనే శీర్షికతో ఆదివారం ప్రచురమైన వార్తకు స్పందించిన నేషనల్ హైవే అథారిటీ అధికారులు అసంపూర్తి పనులను కాంట్రాక్టర్ బాధ్యులతో కలిసి సోమవారం పరిశీలించారు. భూపతిపేట సమీపంలో బ్రిడ్జినిర్మాణం, సెంట్రల్ లైటింగ్ సిస్టం, గూడూరు మండల కేంద్రంలో నిలిచిపోయిన అసంపూర్తి రోడ్డు ఈరు వైపుల పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. నర్సంపేటలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వివిధ శాఖల సమీక్ష సమావేశంలో నేషనల్ హైవే అధికారులు పాల్గొని వివరించారు. రెండు, మూడు రోజుల్లో అసంపూర్తి రోడ్డు పనులను ప్రారంభించి పనులను పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పరిశీలనలో నేషనల్ హైవే ఎస్సీ మోహన్, ఈఈ మనోహర్, డిఈ భగవాన్, ఏఈ మదన్మోహన్‌లు కాంట్రాక్టర్ బాధ్యులు పాల్గొన్నారు

ఓటింగ్ యంత్రాలపై అవగాహన పెంచుకోవాలి

- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



నవతెలంగాణ-మహబూబాబాద్

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లపై అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కోరారు. సోమవారం మానుకోటలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లపై అవగాహన కార్యక్రమాన్ని రెవెన్యూ అదనపు కలెక్టర్ డేవిడ్ లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఐడిఓసిలోని ల్యాబీ హాల్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ మిషన్ యంత్రాలపై ఓటు వేసి అవగాహన పొందాలన్నారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీ ప్రతినిధులు అధికారులు, సిబ్బంది ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై ఓటు వేసి పరిశీలించుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి వెంకటరమణ ఎన్నికల విభాగం తహసీల్దార్ మాధవి, పవన్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- మున్సిపల్ ఫ్లోర్ లీడర్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య పిలుపు



నవతెలంగాణ-మహబూబాబాద్

వార్డు సమస్యల పరిష్కారానికి పార్టీ సభ్యులు కృషి చేయాలని మానుకోట మున్సిపల్ ఫ్లోర్ లీడర్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్నపు సోమయ్య కోరారు. సోమవారం 30వ వార్డులోని నందినగర్ కాలనీలో సీపీఎం సభ్యత్వాల రెన్యువల్ నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్నపు సోమయ్య మాట్లాడుతూ ప్రతి పార్టీ సభ్యుడు స్థానిక సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని, పార్టీ నిబంధనలు పాటించాలని, వ్యక్తిగత ప్రయోజనం కంటే పార్టీ ప్రయోజనం గొప్పదిగా భావించాలని సూచించారు. సీపీఎం పార్టీకి ప్రజా ప్రాతినిధ్యం ఉన్నా లేకపోయినా పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం అగ్రబాగాన ఉండి పోరాడుతుందన్నారు. ఇలాంటి పార్టీలో సభ్యులుగా ఉన్న మీరందరూ మిగతా పార్టీ వారికి ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం నాయక్, 30వ వార్డు ఇన్చార్జ్ చీపిరి యాకయ్య, పట్టణ నాయకులు బానోత్ వెంకన్న, బూర్గుల లక్ష్మణ్, యూత్ నాయకులు సూర్నపు శ్రావణ్, పార్టీ సభ్యులు ఎస్‌డి జానీ, జాడి రామచంద్రు, మేడి యాదలక్ష్మి, గుండ్రపల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



అట్టడుగు వర్గాలకు మరపురాని మహానేత నర్సయ్య

- సీపీఎం అధ్వర్యంలో ఘనంగా నరసింహరావు 10వ వర్ధంతి

నవతెలంగాణ-గార్ల

అణగారిన వర్గాల ప్రజల సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూ దళిత, గిరిజన అట్టడుగు వర్గాల ప్రజలకు మరపురాని మహానేతగా తాళ్లూరి నరసింహారావు నిలిచారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు బొమ్మన అశోక్ కుమార్, భూక్య హరి అన్నారు. మండల పరిధిలోని బుద్దారం చౌరస్తాలో సీపీఎం సినియర్ నాయకులు తాళ్లూరి నర్సయ్య, వాంకుడోత్ బాణ్యాల వర్ధంతి సభలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్తూపం వద్ద పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భాగం లోకేశ్వరావు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో వారు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమంలో డోర్నకల్‌కు అండగా నిలిచారని, నర్సయ్య అశయ సాధనకు కృషి చేయాలన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, కర్షకులు సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన మహనీయుడు నర్సయ్య అన్నారు. నర్సయ్య బుద్దారం గ్రామానికి చేసిన సేవలు మరువలేని వని, నైజాం నవాబు కాలంలో బుద్దారం కమ్యూనిస్టుల కేంద్రంగా ఉండేదని సీనియర్ నాయకులు సత్తార్ మియా సహకారంతో ఉద్యమాలు చేపట్టారన్నారు. కరెంటు, నీటి, భూసమస్యలపై పోరాటాలు చేసి దళితులు, గిరిజనులకు భూమి, ఇండ్ల పట్టాలు సాధించి పెట్టారని నర్సయ్య చేసిన సేవలను కొనియాడారు. నర్సయ్య ఆశయ సాధన కొరకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సభలో మండల నాయకులు కె.ఈశ్వర్ లింగం, వి.వెంకటేశ్వర్లు, ఎ.వీరాస్వామి, ఐ.గోవింద్, యం.నాగమణి, వి.మోహన్, రాము, బాజీ, మల్లయ్య, మౌలానా, బి.లక్ష్మయ్య, నాగరాజు, సింగం వెంకటేశ్వర్లు, నంద్యా, వి.కొండయ్య, యం.శాంతి కుమార్, వెంకటమ్మ, వీరభద్రం, ప్రవీణ్, సర్వర్, సత్యం, వీరన్న, సీపీఎం అనుబంధ ప్రజా సంఘాల నాయకులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.



పెండింగ్ మెస్‌ఛార్జీలు, స్కాలర్‌షిప్స్, ఫీజు రీయంబర్స్‌మెంట్స్ విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ

- గ్రీవెన్స్ సెల్‌లో ఎస్ఎఫ్ఐ నాయకుల వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పట్ల మధు, డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్ కోరారు. సోమవారం మహబూబాబాద్‌లో కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత సంవత్సరం కాలంగా వసతి గృహాలు, గురుకులాలు,కెజిబివిలు,ఆశ్రమ పాఠశాలు సంబంధించిన మెస్ బిల్లులు సమారు 6,300 కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని, గత ప్రభుత్వంకు అనేక సందర్భాల్లో విడుదల చేయాలని కోరినా ఫలితం లేకుండా పోయిందన్నారు. అలాగే గత ప్రభుత్వం పెంచిన మెస్ ఛార్జీలు కూడా క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదన్నారు. వార్డెన్లు అప్పులు తీసుకుని వచ్చి హస్టల్స్ నడుపుతున్నారని, దీంతో నాణ్యమైన భోజనం, వసతి కల్పించడం లేదన్నారు. అలాగే గత ఆరు సంవత్సరాల నుండి రాష్ట్రంలో 7200 కోట్ల స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్‌మెంట్స్ విడుదల కాలేదన్నారు. 14 లక్షల మంది విద్యార్థులు తమ ఫీజులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ఈ ప్రభుత్వం ఈ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డోర్నకల్ మండలంలోని చిలుకోడు మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాన్ని తక్షణమే ప్రారంభించాలని, జిల్లాలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిలు గంధసిరి జ్యోతి బాస్, బానోతు సింహాద్రి, సభ్యులు రాజేష్, అభినవ్, దినేష్, రాజు నాయకులు రామ్ చరణ్, తదితరులు పాల్గొన్నారు.

నెట్‌బాల్‌లో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు నెట్‌బాల్‌లో జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. నాగార్జునసాగర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు గద్దల వరుణ్ తేజ్, గుగులోతు ఐశ్వర్యలు అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 31న మధ్యప్రదేశ్‌లో జరిగే 36వ జూనియర్, ఫాస్ట్‌ఫైవ్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్, పీఈటి డెక్క లక్ష్మణ్, ఉపాధ్యాయులు అభినందించారు.

తెలంగాణ ప్రజానాట్య మండలి జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ ప్రజానాట్యమండలి మహబూబాబాద్ జిల్లా నాలుగో మహాసభలు 28, 29న స్థానిక పెరుమాళ్ళ జగన్నాథ భవన్లో జరిగాయి. ఈ మహాసభలో 22 మందితో ప్రజానాట్యమండలి జిల్లా నూతన కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా గార్ల మండలానికి చెందిన అలవాల రామకృష్ణ, కొరివి మండలానికి చెందిన నక్క సైదులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేల్పుల వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షులుగా బోర స్వామి, కొమ్ము శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా నూనె శ్రీనివాస్, జంగం ఉప్పలయ్య, గౌరవ అధ్యక్షులుగా నక్క ఉప్పలయ్యను మహాసభలో ఎన్నుకున్నారు.

బీజేపీ ప్రభుత్వానికి సమ్మెతో బుద్ధి చెప్పాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్





నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ విధానాలను, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ధిక్కరిస్తూ కార్మిక వర్గం ప్రతిఘటనకు పూనుకొని, మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై విస్తృతంగా ప్రచార నిర్వహించి ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయడం ద్వారా బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపు నిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో గుగులోత్ సరోజ అధ్యక్షతన జరిగిన సీఐటీయూ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన కార్మిక, రైతాంగ, వ్యవసాయ కూలీల, సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించలేదని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చి కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందని తెలిపారు. వ్యవసాయ కూలీలకు జీవనాధారంగా ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ తగ్గించారని, కేంద్ర ప్రభుత్వ స్కీంలకు ప్రభుత్వం నిధుల కోత పెడుతుందని వివరించారు. రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర చెల్లిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని, పేదరికం, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి ప్రధాన సమస్యలను బిజెపి ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 16న జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య, గోనేల గోపయ్య, గుండోజు ఉపేంద్రాచారి, మాద మల్లయ్య ముక్కెర్ల లింగన్న, మేకల మహేష్, కొత్త శారద, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు గాడిపెల్లి శ్యామ్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తైనా రైతాంగ, కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీని ఇచ్చారని, నేడు ఉద్యోగ కల్పన పడిపోయిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థల్లో 100 శాతం వాటాలు తెగనమ్ముతుందని మండిపడ్డారు. ప్రజావ్యతిరేక విధానాలు, మతతత్వ ధోరణులకు నిరసనగా ఫిబ్రవరి 16న జరుగుతున్న సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌లో రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు లక్షలాదిగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ అండ్ ప్రైవేటు ట్రాన్స్‌పోర్ట్ జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి, పట్టణాధ్యక్షులు విక్రమ్, నాయకులు సారు ఆజాద్, నక్క వెంకన్న, మధు, నరేష్ పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

- అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ లెనిన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సవ్ టోప్పో దరఖాస్తులను స్వీకరిస్తూ అధికారులు ప్రజల దరఖాస్తుల సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా నెల్లికుదురు మండలం నైనాల రెవెన్యూ విలేజ్ హనుమాన్ తండాకు చెందిన భూక్య బిక్షం ఎస్ఆర్ఎస్‌పి కాలువ క్రింద సాగు చేసుకుంటున్న నేను ఇంకా కొందరు రైతుల యొక్క భూములు మొత్తం కలిపి 52 ఎకరాల భూమి కలదు. అట్టి ఆయకట్టు క్రింద పంటలు పండించుకున్న మా భూమిలోనికి నీరు రాకుండా కొందరు వ్యక్తులు నీటిని దారి మళ్లిస్తున్నారని, మా భూములకు నీటి లభ్యతను చేకూర్చి తగు న్యాయం చేయాలని కోరారు. వరంగల్ జిల్లా గీసుకొండ మండలం గొర్రెకుంట గ్రామానికి చెందిన బి.కిరణ్ కుమార్ జులైలో జిల్లా వైద్య శాఖ కార్యాలయంలో ఎర్లీ ఇంటర్ వెన్షనిస్ట్ కం స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్ట్ ఎంపిక కోసం దరఖాస్తు చేసుకున్నానని, ఈ పోస్టునకు కావలసిన అర్హతలు అన్ని ఉన్నా తనను కాదని తన కంటే తక్కువ మార్కులు వచ్చిన వారిని ఉద్యోగానికి ఎంపిక చేసారని మెరిట్ ప్రకారం తనకు ఉద్యోగం కలిపించి తగు న్యాయం చేయాలని కోరారు. మరిపెడ మండలం దంట్ల కుట్ట తండాకు చెందిన జి.హట్టి తన ఇంటి ముందున్న ఉన్న మురుగు కాలువలో ఇతర ఇండ్ల నుండి వచ్చే మురుగు నీరు కలవడంతో తన ఇంటి పక్కన ఉన్న పంట పొలల్లోకి కలుషితమైన నీరు చేరుతున్నదని, దోమలు ద్వారా ఇబ్బందులకు గురి అవుతున్నామని సమస్య పరిష్కరించి తగు న్యాయం చేయాలని కోరారు. చిన్న గూడూరు మండలానికి చెందిన కె. సంధ్య మహబూబాబాద్‌లోని మెడికల్ కాలేజీలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో వార్డ్ ఉమెన్ పోస్టుకు అన్ని అర్హతలు ఉన్నాయని ఈ ఇద్యోగానికి ఎంపిక చేసి తగున్యాయం చేయాలని కోరారు.మహబూబాబాద్ మండలానికి చెందిన కొంత మంది రైతులు బ్యాంకుల ద్వారా తమ పోడు పట్టాలకు క్రాప్ లోన్ ఇప్పించగలరని కోరారు.

ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన 73 దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ రమాదేవీ, డిఆర్‌డిఎ పిడి సన్యాసయ్య, జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



డీవార్మింగ్‌ను విజయవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ లెనిన్ వాత్సవ్

నవతెలంగాణ-మహబూబాబాద్

వచ్చే నెల 12న నిర్వహించానున్న డి-వార్మింగ్‌ను విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వాత్సవ్ కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్య శాఖ అధికారి అంబరీష్ ఆధ్వర్యంలో అదనపు కలక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సవ్ టొప్పో అధ్యక్షతన డీవార్మింగ్ కార్యక్రమంపై డిస్టిక్ టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డివార్మింగ్ మాత్రల పంపిణీ ఫిబ్రవరి 12 నుండి జరుగుతుందని, పిల్లలందరికీ మాత్రలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అంబరీష మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 1-19 సంవత్సరాల 1,77,534 పిల్లలకు డీవార్మింగ్ మాత్రలను (అల్బెండజోల్) ఇవ్వడం జరుగుతుందని, 1-2 సంవత్సరంలో పిల్లలకు ఆఫ్ టాబ్లెట్, 2-19, సంవత్సరం పిల్లలకు ఫుల్ టాబ్లెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.1-19 సంవత్సరాల వాఆరికి భోజనం అనంతరం చేతుల పరిశుభ్రత పై అవగాహన కలిగించి అల్బెండజోల్ మాత్రలు తప్పక ఇప్పించాలని కోరారు. ఈ మాత్రలను అక్కడే మింగించాలని ఇంటికి ఇవ్వకూడదన్నారు. ఈ మాత్రల వలన ఎటువంటి అపాయంగాని, సైడ్ ఎఫెక్ట్స్‌గాని ఉండవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, పిఓ డాక్టర్ నాగేశ్వరరావు, పిఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, జిల్లాలోని వైద్యాధికారులు లైన్ డిపార్ట్మెంట్స్ సీఈఓ రమాదేవి, డీఈవో రామారావు, డిఐఈఓ సత్యనారాయణ, బిడబ్ల్యు వరలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, హెల్త్ ఎడ్యుకేటర్స్ కెవి రాజు, పురుషోత్తం, గీత శ్రీనివాసరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పటిష్టమైన ఓటరు జాబితాకు ఇంటింటి సర్వే చేపట్టాలి

- ఓటరు జాబితా పరిశీలకులు బాల మాయాదేవి



నవతెలంగాణ-మహబూబాబాద్

పటిష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు ఇంటింటి సర్వే చేపట్టాలని ఓటర్ల జాబితా పరిశీలకులు బాల మాయాదేవి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా అధికారుల సముదాయం కలెక్టర్ సమావేశం మందిరంలో ఓటర్ల జాబితా పరిశీలకులు బాల మాయాదేవి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌తో కలిసి మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గ ఓటర్ల జాబితాపై అదనపు కలెక్టర్లు ఆర్డీవోలు, తహసీల్దార్‌లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరిశీలకులు బాల మాయాదేవికి వివరిస్తూ జిల్లాలో రెండు నియోజకవర్గాలలో 539 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు చెప్పారు. ఆయా కేంద్రాల పరిధిలో ఓటర్ల జాబితా రూపకల్పనకు ఈ నెల 21, 22 తేదీలలో బీఎల్‌ఓలతో స్పెషల్ డ్రైవ్ చేపట్టామన్నారు. 2024 జనవరి 1వ తేది నాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. స్థానికంగా ఉన్న పోలింగ్ కేంద్రంలో బీఎల్‌ఓలు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, ఆన్లైన్ ద్వారా బీఎల్‌ఓలు ఓటర్లకు అవగాహనపరిచి దరఖాస్తులను యాప్ ద్వారా స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. డబుల్ ఓటర్లు, వలస ఓటర్లు పరిశీలిస్తూ తొలగింపుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. 100 శాతం సమీక్షిస్తూ చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం ఓటర్ జాబితా పరిశీలకులు బాల మాయదేవి మాట్లాడుతూ పటిష్టమైన ఓటరు నమోదుకు ఇంటింటి సర్వే అవసరమన్నారు. ఫారం 6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ ఒక్క ఓటు నమోదుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆన్లైన్ ద్వారా యాప్‌లో నమోదు, పెండింగ్ లిస్ట్‌లను ఆమె పరిశీలిస్తూ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సవ్, డేవిడ్, స్వీప్ నోడల్ అధికారి డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, మహబూబాబాద్, డోర్నకల్ ఆర్డీఓలు అలివేలు, నరసింహారావు, మహబూబాబాద్, కురవి తహసీల్దార్‌లు భగవాన్ రెడ్డి, సునీల్ రెడ్డి, సీరోల్ తహసీల్దార్ నరేష్, ఎన్నికల విభాగం అధికారులు పవన్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన మండల నాయకులు



నవతెలంగాణ-బయ్యారం

దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖను సోమవారం మండల నాయకులు హైదరాబాద్ సచివాలయంలో కలిసి మండల పరిధిలోని గంధంపల్లిలోని రామాలయానికి ఎండోమెంట్ ద్వారా నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సిఫారసు లేటర్‌ను అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, సొసైటీ డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్రంలో ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. వడ్డెకొత్తపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని సోమవారం ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్‌రావు, ఎంపీటీసీ సభ్యులు సాయిని ఝాన్సీరవితో కలిసి ప్రారంభించారు. అనంతరం కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని తెలిపారు. నియోజవర్గంలో మిగిలిపోయిన అన్ని గ్రామాలకు సీసీ రోడ్లు, అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతానన్నారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందేలా చూడాలని అధికారులకు సూచించారు. త్వరలోనే ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. పేదింటి ఆడబిడ్డలకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తుందన్నారు. ఆడబిడ్డల వివాహానికి లక్ష 116 సాయంతో పాటుగా, తులం బంగారాన్ని కూడా త్వరలోనే అందించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సమస్యల పరిష్కారానికి ప్రజలు తనను నేరుగా కలవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వీరంగటి మహేందర్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, దుంపల కుమారస్వామి, బండారి వెంకన్న, దంతాలపల్లి రవి, దంతాలపల్లి ఉపేందర్, బానోత్ వెంకన్న నాయక్, పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్ గౌడ్, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు బానోత్ సీతారాం నాయక్, రెడ్డికుంట తండా సర్పంచ్ బానోత్ జగ్గా నాయక్, ఉపసర్పంచ్ మొర్రి గాడుదుల శ్రీనివాస్ గౌడ్, యూత్ నాయకులు అనపురం వినోద్ గౌడ్, ఆవుల మహేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక

నవతెలంగాణ-నర్మెట్ట

జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం గాంగం నర్సింహరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీలను కమిటీలను వేశారు. నర్మెట్ట మండలం ఆగాపేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కోమిరే వెంకన్న, యూత్ అధ్యక్షులుగా గ్యోరాబోయిన కర్ణాకర్, మహిళా అధ్యక్షురాలుగా అదురి వసంత, మనిషింగ్ తండా అధ్యక్షులుగా అంగోత్ ఎలాందర్, యూత్ అధ్యక్షులుగా అంగోత్ శేఖర్, మహిళా అధ్యక్షురాలిగా జాటోత్ కమలమ్మ, ఇప్పలగడ్డ అధ్యక్షులు ఇట్టబోయిన ప్రతాప్, యూత్ అధ్యక్షులుగా ఇట్టబోయిన మహేష్, మహిళా అధ్యక్షురాలుడి మేకల పద్మ, గుంటూరుపల్లి అధ్యక్షులుగా తుంగ యాదగిరి, యూత్ అధ్యక్షులుగా యాదవ దిలీప్, మహిళా అధ్యక్షురాలుగా గట్టుపల్లి సంజీవలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ బల్టోతానికి కృషి చేస్తామన్నారు.

గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలి : వ్యకాసా జిల్లా అధ్యక్షులు రమేష్



నవతెలంగాణ-లింగాలఘనపురం

కాచం కృష్ణమూర్తినగర్ గుడిసెవాసులు ఇండ్ల స్థలాలు కేటాయించి పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సింగారపు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వినయలతకు వివిధ డిమాండ్‌లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లుట్ల, పటేల్‌గూడెం గ్రామాల్లో శివారులో సర్వే నెంబర్ 464, 465, 466లో 7 ఎకరాల10 గుంటల భూమిలో గత 14నెలలుగా 500కుటుంబాలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఇక్కడి పరిస్థితిలు సరిగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాసా నాయకులు శంకరయ్య, రవి, సుధాకర్ పాల్గొన్నారు.

బిల్ట్ మేనేజ్మెంట్ నోటీసులు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని పారిశ్రామిక ప్రాంతమైన కమలాపురం బిల్ట్ కర్మాగారం నూతన మేనేజ్మెంట్ ప్రజలకు, కార్మికులకు బిల్ట్‌కు సంబంధిన ప్రదేశాలలో ప్రవేశాన్ని నిషేధిస్తూ నోటీసులను అంటించారు. బిల్ట్ కాలనీ ప్రధాన ప్రవేశ ద్వారంలోని గేట్ కు, బిల్ట్ కర్మాగారం గేట్‌కు ఈ నోటీసులు అతికించారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం బిల్ట్ ఆస్తులను స్వాధీనం చేసుకున్న నూతన మేనేజ్మెంట్ బిల్ట్ ఫ్యాక్టరీ, బిల్ట్ కాలనీ, గోదావరి పరివాహక ఇంటెక్ వెల్ పరిసర ప్రాంతాల్లో వెళ్ళ కూడదని నోటీసులో పేర్కొన్నారు. కాలనీలో నివాసముంటున్న కార్మికులు కూడా కోర్టు ఇచ్చిన ఆర్డర్ ప్రకారం కాలి చేయవలసి ఉంటుందని తెలిపింది. కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఎవరు ఉల్లంఘించిన చట్ట రీత్యా చర్యలు తప్పవని ప్రస్తుతం వున్న కొత్త మేనేజ్ మెంట్ నోటీసులో తెలియజేసింది.

ప్రమాద రహిత బొగ్గు ఉత్పత్తికి తోడ్పడాలి

- సింగరేణి జిఎం బళ్లారి శ్రీనివాసరావు

నవతెలంగాణ-గణపురం

సింగరేణి కార్మికులు ప్రమాదరహిత బొగ్గు ఉత్పత్తికి తోడ్పడాలని సింగరేణి జీఎం బళ్లారి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం కేటీకే ఓసి త్రీ ప్రాజెక్ట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓసీ-త్రీకి సంబంధించిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేస్తున్నట్లుతెలిపారు. కంపెనీ నిర్దేశించిన లక్ష్యాలను అధిగ మించడానికి అధికారులు ఉద్యోగులు సమిష్టిగా పనిచేయాలన్నారు. భూసేకరణ ప్రక్రియ మిగులి ఉంటే స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దృష్టికి తీసుకువెళ్లామన్నారు. సమస్యలను సంబధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించే విధంగా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. త్వరలో కొండంపల్లి గ్రామాన్ని తరలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం బండి వెంకటయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఓసి-త్రీ ఎస్వి రావు, ఏరియా అధికారి ప్రతినిధి అజ్మీర తుకారాం(డీజీఎం పర్సనల్), గని మేనేజర్ భానుప్రసాద్ శ్యాంప్రసాద్, సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అంకిత భావంతో వైద్య సేవలందించాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి



అంకిత భావంతో పేద ప్రజలకు వైద్యసేవలందించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్టాఫ్ నర్సులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలోని ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న స్టాఫ్ నర్సు పోస్టులను అర్హులైన వారికి పరీక్ష నిర్వహించి రెగ్యులరైజ్ చేశామని అన్నారు. జిల్లాలో మొత్తం 87 మందిని ఎంపిక చేశామని ఈనెల 31న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో నియామక పత్రాలు అందజేస్తారని అన్నారు. ఎంపికైన స్టాఫ్ నర్సులను హైదరాబాద్ కు తరలించడానికి 3ఆర్‌టిసి బస్సులను ఏర్పాటు చేస్తామని, 31తేదీ ఉదయం 6: 30 నిమిషాలకు మహాదేవపూర్ నుండి ఒక బస్సు భూపాలపల్లి నుండి 2 బస్సులు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఒక్కో బస్సు కు ఒక సీనియర్ అధికారి, ఒక పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి నూతన కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ చాంబర్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతా లకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 33 దరఖాస్తులను స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికతో గ్రంధాలయాల అభివృద్ధి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా గ్రంథాలయాల అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం ఐడిఓసిలోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 వార్షిక బడ్జెట్ ప్రతిపాదనల తయారీ, శాఖా గ్రంథాలయాల అభివృద్ధికి నూతన భవనాలకు స్థలాలు సేకరణ, మరమత్తులు, కంప్యూటరీకరణ, సుందరీకరణ, ఫర్నిచర్, 2018-19 నుండి 2021-22 వరకు గ్రామ పంచాయతీల వద్ద పెండింగ్ గ్రంథాలయ పన్ను వసూలు తదితర అంశాల పై అధికారులతో రీవ్యూ నిర్వహించారు. గ్రంథాలయ సంస్థ గౌరవ సభ్యులు జిల్లా పౌర సంబంధాల అధికారి వి.శ్రీధర్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, విద్యా శాఖ అధికారి రామ్ కుమార్ ,వయో వయోజన విద్య అధికారి, గ్రంథాలయ కార్యదర్శి టి.శ్రీలత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి : డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లాలో కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని డీఎంహెచ్ఓ మధుసూదన్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన వైద్య అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 30 నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. జిల్లాలోని స్కూల్స్, కాలేజీలు, హాస్టల్స్, ఇంటింటికి తిరిగి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి చికిత్స అందించా లన్నారు. కుష్టి లక్షణాలు బహిర్గతం కావడానికి సగటున 3 నుండి 5 సంవత్సరాల వరకు పడుతుందని చికిత్స ద్వారా 6 నెలల నుండి 12 నెలలలో నయం చేయొచ్చన్నారు. చికిత్స పూర్తయిన , తీసుకుంటున్న రోగులలో అంగ వైకల్యం ఉంటే శస్త్ర చికిత్స ద్వారా సరి చేయొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, పీఎమ్ఓ మల్లయ్య, కె వాల్య, డీపీఎంఓ, డెమో శ్రీదేవి, సీహెచ్ఓ రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను నిర్భయంగా తెలపాలి : ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

బాధితులు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శాంతి భద్రతలకు సంబంధించి స్వేచ్ఛగా బాధితులు తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావా లన్నారు. సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన 14 మంది పిర్యాదుదారుల నుంచి ఎస్పీ దరఖాస్తులు స్వీకరించి, వారి సమస్యలను ఓపిగ్గా విని, సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి, బాధితుల ఫిర్యాదులను, వేగంగా పరిష్కరించాలని అన్నారు. సునిశితమైన అంశాలకు సంబంధించి ఫిర్యాదుల విషయంలో కౌన్సి లింగ్ నిర్వహించాలని, పోలిస్ అధికారులను ఆదేశించారు.

ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఎంపీడీఓ తనిఖీ

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని మల్లారం గ్రామంలో ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రాన్ని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశాల మేరకు సోమవారం ఎంపీడీఓ నరసింహమూర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోజువారీ సిబ్బంది హాజరు రిజిస్టర్, మందులు, ఉప కేంద్రంలో మౌలిక వసతులపై అరా తీశారు. వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



అర్హులకు రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు అందజేయాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని అర్హులకు నూతన రేషన్ కార్డులు, నిరుపేదలకు ఇండ్ల స్థలాలు అందజేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్ కోరారు. సోమవారం రైతు సంఘం, రైతు కార్మిక సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ సుమన్‌కు వినతి పత్రాన్ని అందజేసి వారు మాట్లాడారు. గత ప్రభుత్వం 10 ఏండ్లలో అర్హులకు రేషన్ కార్డులు, నిరుపేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయలేదని, రాష్ట్రంలో ఇప్పుడు ఏర్పడిన నూతన ప్రభుత్వం రేషన్ కార్డులను అందజేసి జీవో 59 ప్రకారం పేదలకు ఇండ్ల స్థలాలు అందజేయాలని కోరారు.కార్యక్రమంలో సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

- అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. జిల్లాలో ఫిబ్రవరి 01 నుండి 15 వరకు (ప్రాక్టికల్) ప్రయోగ పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ థియరీ పరీక్షలు నిర్వహిస్తామని ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో ఇంటర్ పరీక్షలు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, మొదటి సంవత్సరం 2161, రెండవ సంవత్సరం 1764 మొత్తం 3925మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఇందుకు గాను 8 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం పరీక్షల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన మౌలిక వసతులు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి కేంద్రం వద్ద ఏఎన్ఎం స్థాయిలో వైద్య సిబ్బంది, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రశ్నపత్రాలు నిల్వ జేసేందుకు పోలిస్ స్టేషనలో తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సదుపాయాలు కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మాస్ కాపీయింగ్, ఇతర అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని రెవెన్యూ శాఖ పరీక్షా కేంద్రాలకు ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేసి పరీక్ష జరుగుతున్న తీరు పై నిఘా పెట్టి 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పరీక్ష నిర్వహణ అనంతరం సమాధాన పత్రాలు తరలించే ప్రక్రియ పకడ్బందిగా చేపట్టాలన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సరైన సమయంలో చేరుకునేలా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి దేవ రాజు, డీపీఆర్ఓ వి శ్రీధర్, డీఈఓ రామ్‌కుమార్, డీఎంహెచ్ఓ మధుసూదన్, ట్రాన్స్‌పోర్ట్, ఆర్టీసీ, పోస్టల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మెస్, కాస్మొటిక్ ఛార్జీలు విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ



కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పెండింగ్ మెస్ కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్మరణ్, కుమ్మరి రాజు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యా సంవత్సరం ప్రారంభమై 8 మాసాలు గడుస్తున్నప్పటికి విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల గాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో రూ.5700 కోట్ల స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ ఉన్నాయన్నారు. ప్రభుత్వ విద్య సంస్థలలో సరైన మౌలిక సదుపాయాలు లేవన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేయాలన్నారు. ఎస్ఎం హెచ్ హాస్టల్స్‌కు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని అనఆనరు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించకుంటే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కాటారం డివిజన్ కార్యదర్శి బొడ్డు కిషోర్, జిల్లా కమిటీ సభ్యులు నరేష్ కోటేష్, విష్ణు, స్వామి, అభిరామ్, తదితరులు పాల్గొన్నారు.

మలుగు జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ - ములుగు

సంక్షేమ హాస్టల్ విద్యార్థుల పెండింగ్ మెస్ ఛార్జీలు, స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించి అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు విడుదల చేయాలన్నారు. మరో రెండు నెలల్లో ఇంటర్, పదోతరగతి పరీక్షలు జరగబోతున్నాయని, నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్నారు. వసతి గృహాల హెచ్‌డబ్ల్యూఓలు సైతం అప్పులు తెచ్చి వసతి గృహాలు నడుపుతున్నారని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేదంటే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.



ఎస్ఎఫ్ఐ ములుగు డివిజన్ కార్యదర్శి సిరిసిల్ల జీవన్, డివిజన్ నాయకులు స్వామి, బాలు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

మేడారం జాతరను పర్యావరణ రహితంగా నిర్వహించాలి

- పర్యావరణ పరిరక్షణ-మనం వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాసరావు

నవతెలంగాణ-తాడ్వాయి

ఆసియా ఖండంలో అతిపెద్ద ఆదివాసి గిరిజన జాతరైన మేడారం మహా జాతరను పర్యావరణ రహితంగా నిర్వహించాలని పర్యావరణ పరిరక్షణ మనం వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చౌలం శ్రీనివాస్ రావు అన్నారు. సోమవారం మండలంలోని మేడారం సరిహద్దు గ్రామపంచాయతీ అయిన ఊరట్టం గ్రామపంచాయతీలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ఊరటం విద్యార్థినిలు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్లకార్డ్స్‌తో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చౌలం శ్రీనివాస్‌రావు, ఊరట్టం హెచ్ఎం ఈసం రమేష్ మాట్లాడుతూ మేడారం మహా జాతరకు కోటి లక్షల మందికి పైగా వస్తారని, ప్లాస్టిక్‌ను వ్యర్థాలను పూర్తిగా నిషేధించాలన్నారు. వాతావరణ కాలుష్యంతో నాడీ వ్యాధులు, శ్వాస కోస, ప్రత్యుత్పత్తి సమస్యలు, కిడ్నీ, కాలేయ రుగ్మతులకు దారితీస్తుందన్నారు. ప్రభుత్వం మేడారం జాతరలో వన్ టైం యూస్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మనం వెల్ఫేర్ సొసైటీ



సభ్యులు పెద్దల నరేష్, ఊరట్టం పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రాజయ్య, సమ్మయ్య పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జాతరలో కొబ్బరి, బెల్లం, లిక్కర్, షాపులను గిరిజన అభ్యుదయ సంఘానికే ఇవ్వాలి

- సంఘం అధ్యక్షులు ఎస్ బోజారావు

నవతెలంగాణ -తాడ్వాయి



ఫిబ్రవరిలో జరిగే మేడారం మహా జాతరకు ఆదివాసీ సంఘాలకు, తుడుందెబ్బ సంఘాలకు ఇచ్చే కొబ్బరి, బెల్లం, లిక్కర్ షాపులను స్థానిక మేడారం, గిరిజన అభ్యుదయ సంఘానికి ఇవ్వాలని గిరిజన అభ్యుదయ సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన బోజారావు అన్నారు. సోమవారం మేడారంలోని ఐటీడీఏ గెస్ట్ హౌస్‌లో సంఘం నాయకులు, అర్చకులతో కలిసి సమావేశమై ఆయన మాట్లాడారు. గత జూన్, జూలైలో వర్షాలు అధికంగా కురవడంతో మేడారం పరిసర ప్రాంతాలు మొత్తం జలమయంగా మారి ఆదివాసి గిరిజన కుటుంబాలు ఆర్థికంగా పూర్తిగా చితికిపోయాయన్నారు. ఏ ఒక్క ఆదివాసి గిరిజన, తుడుం దెబ్బ సంఘాలు బాధిత కుటుంబాలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. జాతర వచ్చిందంటే షాపులు కావాలంటూ డిమాండ్ చేయడం సరికాదన్నారు. మేడారంలో అన్ని రకాలుగా నష్టపోయిన స్థానిక ఆదివాసీ కుటుంబాలకు మేడారంలోని గిరిజన అభ్యుదయ సంఘానికే షాపులు ఇవ్వాలని ఉన్నతాధికారులకు విన్నవించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, చంద రఘుపతి, చంద గోపాలరావు, కాక వెంకటేశ్వర్లు, వెనక ప్రభాకర్, రాజేశ్వరరావు, చంద కళ్యాణ్ కొక్కెర పూర్ణచందర్, సిద్దబోయిన రానా రమేష్, పరమయ్య అర్చకులు, గిరిజన అభ్యుదయ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



మద్దులపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని మద్దులపల్లి గ్రామంలో సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, సీనియర్ దళిత నాయకులు, సర్పంచ్ కోరల సునీత సురేందర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, ఉప సర్పంచ్ నెట్టారి సుజాత రాకేష్, పంచాయతీ, పాలకవర్గం, మండల దళిత సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు, కళాకారులు పాల్గొన్నారు.



'రమేష్'కు జర్నలిస్టు యూనియన్ పరామర్శ

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా ఇంచర్ల గ్రామానికి చెందిన వి6 న్యూస్ జర్నలిస్ట్ కుంచం రమేష్ అనారోగ్యంతో కొద్ది రోజుల నుండి బాధపడుతుండగా, అతనిని టీవీ5 సీనియర్ కరస్పాండెంట్, టియుడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీఆర్ లెనిన్, వి6 ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ జర్నలిస్ట్ కష్ణమోహన్, టీవీ9 సీనియర్ జర్నలిస్ట్ పెద్దిష్, ప్రయిమ్ 9 న్యూస్ సీనియర్ జర్నలిస్ట్ తిరుపతి, ములుగు జిల్లా సీవీఆర్ న్యూస్ జర్నలిస్టు గాదం దేవేందర్, రాజ్ న్యూస్ జర్నలిస్టు గుగ్గిళ్ళ సుజన్ సోమవారం పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఇటీవల అనారోగ్యంతో హన్మకొండలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన రమేష్‌ను కలసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

సీపీఆర్‌పై అవగాహన తప్పనిసరి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-తాడ్వాయి



సీపీఆర్‌పై అవగాహన తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం మేడారంలోని ఆదివాసి భవన్‌లో ఐటీడీఏ పీఓ అంకిత్, డీఎంహెచ్ఓ అప్పయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విధానం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడవచ్చని, తద్వారా ఒక కుటుంబాన్ని నిలబెట్టిన వారవుతారని అన్నారు. అనంతరం డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య మాట్లాడుతూ ఎవరైనా స్పృహ తప్పి సొమ్మసిల్లి పడిపోయిన సందర్భంలో సీపీఆర్ ద్వారా ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం జిల్లాస్థాయి అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ నాగ పద్మజ, బీడబ్ల్యూఓ ప్రేమలత, ఎస్సీ డెవలప్మెంట్ అధికారి తుల రవి, జిల్లా ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు ఎంపీడీవోలు, తహసీల్దార్‌లు, వైద్యులు రణధీర్, చంద్రకాంత్, మధు, పవన్, గౌతమ్, రంజిత్, శ్రీకాంత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గడువు లోపు పనులు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

మేడారం జాతర పనులను సోమవారం జిల్లా కలెక్టర్ ఐటీడీఏ పీఓ అంకిత్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. ఆలయ పరిసరాలలో జరుగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. దేవాలయ పెయింటింగ్ లైటింగ్ తదితర పనుల పురోగతిని దేవాదాయశాఖ అధికారి రాజేందర్‌ను అడిగి తెలుసుకున్నారు. జాతర పనులలో వేగం పెంచాలని నిర్ణీత గడువు లోపు పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వసంతరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఐటీడీఏ ఎస్ఓ రాజ్ కుమార్ తహసిల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కరకట్ట మరమ్మతను పటిష్టం చేస్తాం : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటీడీఏ



కరకట్ట మరమ్మతుపై దృష్టి పెడుతామని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) శ్రీజ అన్నారు. సోమవారం మండలంలోని రామన్నగూడెం గోదావరి కరకట్ట కోతకు గురైన ప్రాంతాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసు కున్నారు. గోదావరి, జంపన్నవాగు ఉధృతంగా వస్తుందని, గత ఏడాది వరదలు ఎక్కువగా వచ్చాయని ఈఈ జగదీష్ కలెక్టర్‌కు వివరించారు. కరకట్ట పటిష్టం కోసం ప్రభుత్వ నిధులతో తాత్కాలిక మరమ్మతులు చేపట్టామన్నారు. శాశ్వత నిర్మాణాల కోసం ప్రతిపాదనలు పంపించామని, ఇంక నిధులు రాలేదన్నారు. రాబోయే వర్షాకాలంలో గోదావరి ఉధృతిని తట్టుకునేలా కరకట్టను మరింత పటిష్టపర్చాలని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపాదనలు, ఇతర మ్యాపింగ్‌ను అందించాలని అడిషనల్ కలెక్టర్ ఆదేశించారు. ఆమె వెంట జెడ్పీ సీఈఓ ప్రసూనరాణి, జెడ్పీకోఆప్షన్ వలియాబీ, ఎంపీడీఓ కుమార్, రామన్న గూడెం సర్పంచ్ దొడ్డ కృష్ణ, ఎంపీటీసీ అల్లి సుమలత, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి : జిల్లా అదనపు కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి వేణుగోపాల్ తో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.శ్రీజ , ప్రజావాణి కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ప్రజావాణి లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం (16) దరఖాస్తులు రాగా, అందులో (06) రెవెన్యూ, (10) ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఐఓ అప్పల నాయుడు, డీఈ ఎలక్ట్రిసిటీ నాగేశ్వరరావు చీఫ్ ప్లానింగ్ అధికారి ప్రకాష్, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డీఎస్ఓ అధికారి సర్దార్ సింగ్, సివిల్ సప్లై అధికారి అరవింద్‌రెడ్డి, డీఎం రాములు , మత్స్యశాఖ అధికారి శ్రీపతి, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పోలీసుల సహకారం


నవతెలంగాణ - ములుగు



గణతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యుత్‌షాక్‌కు గురై మరణించిన వారి కుటుంబ సభ్యులపట్ల పోలీసులు ఔదార్యం చాటుకున్నారు. ఈనెల 26న జెండావిష్కరణ కార్యక్రమంలో ములుగులోని శివాలయం సమీపంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ షాక్‌తో బోడ అంజిత్ కుమార్, ల్యాడ విజయ్ మృతిచెందిన విషయం తెలిసిందే. వారి కుటుంబ సభ్యులను సోమవారం సీఐ మేకల రంజిత్ కుమార్, ఎస్సై అప్పాని వెంకటేశ్వర్ పరామర్శించి 25కేజీల చొప్పున 50కేజీల బియ్యం, రూ.3500 చొప్పున రూ.7వేల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ ఇరు కుటుంబాలకు దాతలు ముందుకు వచ్చి సాయం అందించారని, తమ వంతు సహకారం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మండల ప్రవీణ్, గుగ్గిళ్ళ సుజాన్, కోకిల మహేష్, మేడిపల్లి శ్రీకాంత్, జంగయ్య, శ్రవణ్, పూర్ణ, రాకేష్, తదితరులు పాల్గన్నారు.

కొత్త గుంపు వస్తే సమాచారం అందించాలి : ఎస్సై

నవతెలంగాణ-గోవిందరావుపేట



ప్రస్తుతం నివసిస్తున్న గొత్తికోయ గూడెంలోకి కొత్తగా ఎవరైనా వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పస్రా ఎస్ఐ ఎస్.కె మస్తాన్ అన్నారు. సోమవారం సిబ్బందితో కలిసి మండలంలోని మచ్చాపూర్ గ్రామ సమీపంలోని గొత్తికోయ గుంపు గూడెంను సందర్శించారు. గూడెం వాసులతో ఎస్ఐ మాట్లాడుతూ అపరిచితులకు ఆశ్రయం కల్పించకూడదని అన్నారు. యువత ఉన్నతంగా చదువుకొని ఉజ్వల భవిష్యత్తు వైపు పయనించాలని సూచించారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన ఉప సర్పంచ్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి మాతృమూర్తి మణెమ్మ సోమవారం మృతి చెందారు. జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఉపసర్పంచ్ ఇంద్రసేనారెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, జిల్లా నాయకులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, తాడ్వాయి మండల పార్టీ అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, ఇందిరారపు లాలయ్య, పత్తి గోపాల్ రెడ్డి, బండారి చంద్రయ్య, రజనీకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తనిఖీలతో నేరాలు అరికట్టొచ్చు : ఎస్సై



నవతెలంగాణ -మహాముత్తారం

నిర్బంధ తనిఖీల వల్ల నేరాలను అరికట్టొచ్చని స్థానిక ఎస్సై సుధాకర్ దాసరి అన్నారు. సోమవారం మహాముత్తారం మండలం కొర్లకుంట గ్రామంలో స్థానిక ఎస్సై దాసరి సుధాకర్ సీఆర్పీఎఫ్ బృందంతో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. అలాగే గ్రామంలోని నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, డాక్యుమెంట్లు లేని వాహనాలను సీజ్ చేసి జరిమానా విధించారు. ప్రజలు ఎవరు గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిస కావొద్దని, వాటి వల్ల కుటుంబాలు ఆగం చేసుకోవద్దని హెచ్చరించారు. గుడుంబా గంజాయి, గుట్కా, గేమింగ్ వంటి దురేలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి : ఎస్ఐ మచ్చ సాంబమూర్తి



నవతెలంగాణ-గణపురం

ప్రతి విద్యార్థి ఇష్టంతో చదవాలని గణపురం ఎస్ఐ మచ్చ సాంబమూర్తి అన్నారు. సోమవారం హైదరాబాద్ సౌత్ జోన్ పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాలలో చదువుతున్న 50 మంది పదవ తరగతి విద్యార్థినిలకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సై మచ్చ సాంబమూర్తి ప్యాడ్లు, పెన్నులను అందజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులందరికీ స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ లావణ్య, కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



నూతన జీపీ భవనాలు ప్రారంభం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని తాడిచెర్ల, అడ్వాలపల్లి నూతన గ్రామపంచాయతీ భవనాలను సోమవారం ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు ప్రారంభించారు. రూ.20లక్షల ఈజిస్ నిధులతో నిర్మించిన తాడిచెర్ల భవనం, రూ.24 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన అడ్వాలపల్లి నూతన భవనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోమల, సర్పంచ్‌లు సుంకరి సత్తయ్య, రాజు నాయక్, పంచాయతీ కార్యదర్శులు శేఖర్, సునిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, సింగిల్ విండో చైర్మన్ రామారావు, డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, సంగ్గెం రమేష్, వొన్న తిరుపతిరావు, ఉపసర్పంచ్ చెంద్రయ్య, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

'జనావాసాల నుంచి 11 కేవీ లైన్ వేయొద్దు'

నవతెలంగాణ-గణపురం

తమ కాలనీలో జనావాసాల నుంచి ప్రమాదకరమైన విద్యుత్ 11 కేవీ లైన్‌ను వేయొద్దని చెల్పూరు గ్రామ పంచాయతీ పరిధి కుందయ్యపల్లి వాసులు కోరారు. ఈ మేరకు సోమవారం గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. రియల్ ఎస్టేట్ వెంచర్ చేసిన వ్యవసాయ భూమిలో ఎన్నో ఏళ్లుగా ఉన్న 11కేవీ లైన్ ను తొలగించి తమ కాలనీలో జనావాసాల మధ్య నుంచి వేయాలని విద్యుత్ శాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే ఆ ప్రయత్నాలను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి కోసం అతడి భూమిలో నుంచి 11కేవీ విద్యుత్ లైన్ తొలగించి తమ ఇళ్ల మధ్యలోకి మార్చడం సరికాదన్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఫర్టిలైజర్ కార్యవర్గం ఎన్నిక

అసోసియేషన్ అధ్యక్షుడిగా ప్రభురెడ్డి



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలకేంద్రంలో నూతన ఫర్టిలైజర్ కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మండలకేంద్రానికి చెందిన ఎలేటి ప్రభురెడ్డి, ఉపాధ్యక్షులుగా పేర్వాల శ్రీనివాస్, లాండే శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా లింగంపల్లి తిరుపతి, కోశాధికారిగా జీవన్, ప్రచార కార్యదర్శిగా దార్ల శివాజీని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అన్ని గ్రామాల ఫర్టిలైజర్ డీలర్లు పాల్గొన్నారు.

ఘనంగా 'సాయి చైతన్య' జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని బాల్ బ్యాడ్మింటన్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ చార్మినార్ డిసిపి పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాల్ బ్యాడ్మింటన్ క్రీడా మైదానంలో గుండెబోయిన తిరుపతి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ క్రీడాకారులు కానిస్టేబుల్ సతీష్, రెక్స్ టైలర్ రవీందర్, ముక్కెర సుభేందర్, కరెంట్ ప్రభాకర్, శివ, అంజద్, బటికే స్వామి, భవాని హెూమ్ నీడ్స్ నవీన్, శంకర్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐకి సన్మానం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కొట్టే ప్రసాద్‌ను సోమవారం మండలంలోని రాపల్లి కోట గ్రామానికి చెందిన సర్పంచ్ కే రాజక్క భర్త సమ్మయ్య, బీఆర్ఎస్ నాయకులు అప్పల ఐలయ్య, బోనగిరి సదాశివ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

పెద్దపల్లి జెడ్పీ చైర్మెన్ పరామర్శ



నవతెలంగాణ-మహదేవపూర్

కాటారం మండలం దామెరకుంట గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు బాసాని తిరుపతి కుమార్తె స్నేహిత ఇటీవల మృతిచెందింది. బాధిత కుటుంబాన్ని సోమవారం పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పరామర్శించారు. ఆయన వెంట మండల నాయకులు ఉన్నారు.

మల్హర్‌రావు : అధైర్య పడొద్దు బీఆర్ఎస్ అండగా ఉంటుందని బీఆర్ఎస్ మంథని నియో జకవర్గ ఇన్‌చార్జి,పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మదుకర్ అన్నారు. కాటారం మండలం లోని దామెరకుంట గ్రామానికి చెందిన బాసాని తిరుపతి కుమార్తె స్నేహాలత అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా సోమవారం ఆయన పరామర్శించారు. అనంతరం మృతురాలి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

ప్రయివేట్ స్కూల్ బస్ డ్రైవర్లకు కౌన్సెలింగ్

నవతెలంగాణ-గణపురం

మండలంలోని ప్రైవేట్ స్కూల్స్ బస్సు డ్రైవర్ల కు సోమవారం గణపురం ఎస్సై మచ్చ సాంబమూర్తి కౌన్సిలింగ్ ఇచ్చారు పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సెలింగ్‌తో పాటు వారి లైసెన్సు బస్ డాక్యుమెంట్స్ పరిశీలించారు. డ్యూటీలో ఉన్నప్పుడు మద్యం సేవించొద్దని సూచించారు.

కళాకారులను ప్రోత్సహించాలి : కోడెల నరేష్



నవతెలంగాణ-మంగపేట

ఎంతో ప్రతిభ ఉండి తగిన గుర్తింపుకు నోచుకోక నిరాదరణకు గురవుతున్న కళాకారులను గుర్తించి ప్రోత్సహించాలని జ్వాలా యూత్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ అన్నారు. 15 సంవత్సరాలుగా చిత్రకళకు తన జీవితాన్ని అంకితం చేసి గుర్తింపుకు నోచుకోని దుగినేపల్లి గ్రామానికి చెందిన చిత్రకారుడు అజ్మీర వినోద్‌ను సోమవారం జ్వాల యూత్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ట్రస్ట్ చైర్మన్ నరేష్ ట్రస్టు సభ్యులు రాకేష్, కోలగట్ల నరేష్ రెడ్డి, సయ్యద్ బాబాలు మెమొంటోలతో సత్కరించారు. అనంతరం నరేష్ మాట్లాడుతూ సమాజంలో ఎంతో మంది ప్రతిభావంతులైన కళాకారులు మట్టిలో మాణిక్యాలుగా సరియైన గుర్తింపు లేక మరుగునపడుతున్నారని అన్నారు. పలు రంగాల్లో సేవలు అందించి గుర్తింపుకు నోచుకోని వారిని గుర్తించి వారి సేవలు ప్రపంచానికి తెలియజేసి గౌరవించడం జ్వాల ట్రస్ట్ ఉద్దేశమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జ్వాల యూత్ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ పుల్లంశెట్టి అజయ్, కార్యదర్శి ఆత్మకూరి సతీష్, ప్రచార కార్యదర్శి గగ్గురి మహేష్, ఎండీ ఇంత్యాజ్, కోశాధికారి కొండపర్తి నగేష్, మీడియా ఇన్‌చార్జి కర్రి రామ్మోహన్, సభ్యులు సతీష్ పాల్గొన్నారు.

మంత్రి సీతక్క తల్లిదండ్రులకు ఘన సన్మానం



నవతెలంగాణ - ములుగు

జిల్లాలోని జగ్గన్నపేట గ్రామంలో సోమవారం మంత్రి సీతక్క తల్లిదండ్రులను అభ్యుదయ సేవా సమితి(వరంగల్) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ములుగు జిల్లా మహిళా సంక్షేమ అధికారి ఈసంపెల్లి ప్రేమలత హాజరై మాట్లాడుతూ మహిళల పట్ల వివక్షత చూపుతున్న పరిస్థితుల్లో సీతక్క తల్లిదండ్రులు సమ్మయ్య, సమ్మక్కలు తమ బిడ్డను ఉన్నత స్థానాన్ని తీసుకోవడానికి అహర్నిశలు శ్రమించి లింగ వివక్ష తేడా లేకుండా మంత్రి స్థాయికి తీసుకురావడం గొప్ప విషయం అన్నారు. బేటి బచావో బేటి పడావో నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కృషిని కొనియాడారు. జాతీయ యువజన అవార్డు గ్రహీత మండల పరశురాములు మాట్లాడుతూ.. ఆడపిల్లల పట్ల వివక్ష చూపకుండా అవకాశాలు కల్పిస్తే ప్రతి రంగంలో రాణిస్తారని అన్నారు. సంస్థ గౌరవ అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు మాట్లాడారు. మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన సీతక్క చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని అన్నారు. సీతక్కను ఆదర్శంగా తీసుకొని గిరిజన బిడ్డలు ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త ఎండి ఇక్బాల్ పాషా జగ్గన్నపేట గ్రామస్తులు వెంకన్న, శ్యామ్, శ్రీనివాస్ బత్తిని సాంబయ్య, గురువారెడ్డి సక్కు బాయి, లచ్చమ్మ, బొందమ్మ, కారోబార్ సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాలల అక్రమ రవాణా నిర్మూలనకు కృషి చేయాలి

- భూపాలపల్లి ఎస్పై సంధ్యారాణి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

బాలల అక్రమ రవాణా నిర్మూళనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భూపాలపల్లి ఎస్సై సంధ్యారాణి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి వెంకటస్వామి కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ, మై ఛాయిస్ ఫౌండేషన్, ఎహెచ్‌టియు పోలీస్ విభాగం ఆధ్వర్యంలో 'సురక్షిత గ్రామ కార్యక్రమం', మానవ, బాలల అక్రమ రవాణా నిర్మూళన' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి ప్రసన్న అధ్యక్షత వహించగా ఎస్సై సంధ్యారాణి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి వెంకటస్వామి హాజరై మాట్లాడారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలల పై లైంగిక వేధింపులు, అక్రమ రవాణా తదితరవి జరగకుండా సురక్షిత గ్రామం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా యువజన సంఘాలు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. సీసీఎస్ ఎస్ఐ భాస్కర్ మాట్లాడుతూ.. బాలల చట్టాలు, ఆపద సమయంలో 100, 1098, 1930, 181, మరియు నేషనల్ యాంటీ సెక్స్ ట్రాఫికింగ్ హెల్ప్ లైన్ నెంబర్ 18004198588పై వివరించారు. ఎఫ్ఎంఎం సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ... సురక్షిత గ్రామం కోసం ఎఫ్ఎంఎం సంస్థ, మై ఛాయిస్ ఫౌండేషన్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞలు చేయించారు. అనంతరం అంగన్వాడీ సెంటర్‌లోఅవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. చౌరస్తాలో ఆటో డ్రైవర్లకు సురక్షిత గ్రామ కార్యక్రమం బుక్ లెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్లు అరుణ, రజిత, అంగన్వాడీ టీచర్స్ రమాదేవి, స్వరూప, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్ వైజర్ బిక్షపతి, ఉపాధ్యాయ సిబ్బంది, బాలబాలికలు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి రాంకుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఫిబ్రవరి 3న సోషల్ ఫోరం ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్ తెలిపారు. సోమవారం సోషల్ ఫోరం ఆధ్వర్యంలో తేదీలను ప్రకటించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని యాజమాన్యాలకు సంబంధించిన పాఠశాలలలోని పదవ తరగతి విద్యార్థులు ఇద్దరి చొప్పున పాల్గొనాలని ఇంగ్లీష్ మీడియం తెలుగు మీడియంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పూర్తి వివరాలకు సోషల్ ఫోరమ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోతర్ల సతీష్ 9550 627 233, గుగులోత్ రాంధన్ 80742 60412లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఫోరం ప్రధాన కార్యదర్శి గుగులోత్ రాంధన్, కన్వీనర్ సురేష్, ఏసిజిఇ మండల రవీందర్ రెడ్డి, కుసుమ కష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర విద్యా మహాసభలను జయప్రదం చేయాలి : టీపీటీఎఫ్



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

వచ్చేనెల ఖమ్మంలో 11,12న జరిగే టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గువ్వాడి జగపతిరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అంతరాలు లేని విద్య ప్రజల హక్కు ప్రభుత్వ బాధ్యత ప్రధాన అంశంగా ఈ మహాసభలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అసమాన సమాజంలో సమానత్వ విద్య, ఫాసిజం, బుద్ధి జీవుల పాత్ర, మహిళల స్థితిగతులు కర్తవ్యాలు, ప్రభుత్వ విధానాలు ఆర్థిక సంక్షోభం అను అంశాలపై ప్రొఫెసర్ హరగోపాల్ ఖాసీం రమేష్ నర్సింహారెడ్డి చందన చక్రవర్తి వేణుగోపాల్ ప్రసంగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు హాజరుకానున్నట్లు తెలిపారు. మహాసభలకు ఉపాధ్యాయులు, మేధావులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంఈఓ ప్రభాకర్ ఆధ్వర్యంలో మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జైపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'పైండ్ల మల్లయ్య' వర్ధంతి



నవతెలంగాణ-రేగొండ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరి కొత్తపల్లి మండలం చిన్న కోడెపాక గ్రామంలో సోమవారం పైండ్ల మల్లయ్య 2వ వర్ధంతి కార్యక్రమాన్ని సీపీఐ గ్రామ కార్యదర్శి పప్పుల సారయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సీపీఐ సీనియర్ నాయకులు మామిడాల సమ్మిరెడ్డి గుంటి చంద్రమౌళి పాల్గొని మల్లయ్య స్థూపానికి పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎర్రజెండా చేతబట్టి అనేక ఉద్యమాలు చేసిన మహెూన్నత నాయకుడు పుల్లయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి పైళ్ల శాంతి కుమార్ రేగొండ మండల సిపిఐ కార్యదర్శి పెంట రవి మార్క రామయ్య గుర్రాల రవీందర్ చక్రపు ఆగయ్య గుండు సమ్మయ్య మాడ సాంబయ్య నగిరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

మేడారంలో సందర్శకులు సందడి

- మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ ప్రత్యేక మొక్కులు



నవతెలంగాణ -తాడ్వాయి

మేడారంలో సమ్మక్క సారలమ్మ వరదేవతలను గత నెల రోజుల నుండి ముందస్తుగానే సందర్శకులు బారులు తీరుతున్నారు. సోమవారం కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొదట జంపన్న వాగులో పుణ్యస్నానాలాచరించి గద్దెల వద్దకు చేరుకొని సమ్మక్క సారలమ్మ పగడిద్దా గోవిందరాజు వనదేవతలకు ప్రత్యేక మొక్కులు చెల్లించుకుంటున్నారు. పూజారులు, ఎండోమెంట్ అధికారులు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. కాగా మాజీ కేంద్ర మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరాం నాయక్ వనదేవతలను దర్శించుకున్నారు. పూజార్లు ఎండోమెంట్ అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికగా ప్రత్యేక మొక్కులు చెల్లించారు. అనంతరం పూజారులు సిద్దబోయిన మునేందర్, ఎండోమెంట్ అధికారులు వారిని ఘనంగా సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, గౌరవ అధ్యక్షులు అనంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



మతి భ్రమించి మాట్లాడుతున్న కేటీఆర్

- తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు రత్నం కిరణ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ రాష్ట్రాన్ని 10 ఏండ్లు దోచుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయేసరికి కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నాడని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు రత్నం కిరణ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపిన ప్రొఫెసర్ కోదండరామ్ కి ఎమ్మెల్సీ పదవి రావడం జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో సర్పంచ్‌ల ఆత్మహత్యలకు కారణమైన నాటి మంత్రి నేడు సర్పంచుల పక్షాన కొట్లాడుతాననడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులను విస్మరించి దుర్మార్గమైన పరిపాలన కొనసాగించారని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో ఉద్యమకారులకు సముచిత న్యాయం కల్పిస్తే విషం కక్కడం సరికాదన్నారు. ఆయన వెంట తెలంగాణ జన సమితి నాయకులు సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు రాష్ట్ర అధ్యక్షులు కామరగట్టయ్య, దాసరి జనార్ధన్, నామల శ్రీనివాస్, నల్లబండ బాబు, శ్రీధర్ ,శంకర్ రమేష్, పుల్ల ప్రతాప్ తదితరులు ఉన్నారు.



పలువురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో సోమవారం మండల స్థాయిలో స్పెల్ విజర్డు,డ్రామా పోటీలను నిర్వహించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ విద్యార్థులు పాల్గొన్నారు. స్పెల్ విజార్డ్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) విద్యార్థి సి హెచ్ అన్విత మొదటి స్థానంలో నిలిచింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలురు) విద్యార్థి అభిరామ్ రెండవ స్థానం లో నిలిచారు. డ్రామా పోటీలలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నుండి సిహెచ్ రాంచరణ్ టీం జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. కేజీబీవీ పాఠశాలల విభాగంలో మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థిని భార్గవి స్పెల్ విజర్డ్‌కి ఎంపికైనటు ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ కన్వీనర్ బొల్లం సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మడక మధు, తదితరులు పాల్గొన్నారు



గణపురం : గణపురం ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఎల్టా ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ మోడల్ స్కూల్స్ 8 -9వ తరగతి విద్యార్థులకు మండల స్థాయిలో ఇంగ్లీష్ స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలు నిర్వహించారు. చెల్పూర్ ఉన్నత పాఠశాల, బుద్ధారం ఉన్నత పాఠశాల, కేజీ బీవీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఫిబ్రవరీ 13న జరిగే జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా పరిషత్ పాఠ శాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ మాట్లాడుతూ ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం పెంపొందించుకోవడానికి ఈ పరీక్షలు ఉపయోగపడతాయని చెప్పారు. ఎల్టా జిల్లా నాయకుడు గోసుకుల వీరన్న, మండల కన్వీనర్ శ్రీనివాస్, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు నరేందర్, స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ గ్రామ పంచాయతీలకు పురస్కారాలు



నవతెలంగాణ -మహాముత్తారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లాస్థాయి ఉత్తమ గ్రామపంచాయతీలకు సమాచార హక్కుచట్టం రక్షణ వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పురస్కారాలు అందజేశారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను సంపూర్ణంగా చేపట్టిన మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి, మినాజీ పేట గ్రామపంచాయతీలు ఎంపికయ్యాయి. సోమవారం ఆర్టీఐ జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకయేశ్వర్లు గౌడ్ ఆదేశాల మేరకు సర్పంచ్‌లు దూలం మల్లయ్య గౌడ్, ముత్యాల రాజు యాదవ్‌కు ఆర్టీఐ కాటారం కన్వీనర్ చింతల కుమార్ యాదవ్, మల్హర్ మండల కార్యదర్శి బండి సుధాకర్ పురస్కారాలు అందజేసి సర్పంచ్, కార్యదర్శిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ములుగు పల్లి కార్యదర్శి పాగే లక్ష్మీ, ప్రజలు పాల్గొన్నారు.

నాయక్‌పోడ్ హక్కుల రక్షణకు కృషి : చాద శేఖర్



నవతెలంగాణ-మంగపేట

సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన ఆదివాసీ నాయక్ పోడ్‌ల హక్కుల రక్షణకు తనవంతు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం మండల శాక అధ్యక్షుడు చాద శేఖర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జేఆర్ కాంప్లెక్స్ ఆవరణలో ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం జిల్లా కమిటీ నాయకులు కాపుల సమ్మయ్య, పెద్ది సతీష్ ల ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సంఘం మండల శాఖను ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. మండల శాక అధ్యక్షునిగా చాద శేఖర్,ప్రధాన కార్యదర్శిగా లొట్టి వెంకటనారాయణ, ఉపాధ్యక్షునిగా గోపాల కృష్ణయ్య,ప్రచార కార్యదర్శిగా పోలం తిరుపతి,కోశాధికారిగా పెద్దల సతీష్, భరత్ ,కార్యవర్గ సభ్యు లుగా పిట్టల నరేష్, శ్రీను సుంకరి రాము, గోపాల నరేష్,పుల్లయ్య, పసుల అశోక్, గోనె నవీన్, చింతకుంట్ల విజయ్, గారే వెంకట్రాము, సింగ రాము, బొల్లే వెంకటేష్ లను ఎన్నుకున్నారు. అనంతరం శేఖర్ మాట్లాడుతూ తనను అధ్యక్షు నిగా నియమించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఫిబ్రవరి 11న 'రమాబాయి' జయంతి వేడుకలు



నవతెలంగాణ -మహాముత్తారం

ఫిబ్రవరి 11న మల్హర్ మండలంలోని కొయ్యుర్ కమ్యూనిటీ హాల్లో బారత రాజ్యాంగ నిర్మాత, బారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ సతీమణి మాత రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్టు ఆల్ ఎంప్లాయిస్ సొసైటీ కాళేశ్వరం జోనల్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ తెలిపారు. సోమవారం ములుగుపల్లిలో సంబంధిత ఆహ్వాన కరపత్రాలు ఆవిష్క రించి ఆయన మాట్లాడారు. మెరుగైన సమాజ నిర్మాణం కోసం కృషి ప్రతి ఒక్కరు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. హాజరైన ప్రతి ఒక్కరికి మాత రమాబాయి జీవిత చరిత్ర గ్రంథాలను ఉచితంగా అందజేస్తామని అన్నారు. ఆహ్వాన పత్రాలు ఇంటింటా అందజేస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బండి సుధాకర్, సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
మంగళవారం | జనవరి 30, 2024 | www.navatelangana.com

పేదింటి ఆడబిడ్డల కోసమే కల్యాణలక్ష్మి : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



పేదింటి ఆడబిడ్డల కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి పథకం ప్రవేశపెట్టి వారి తల్లిదండ్రులకు భారం కాకూడదని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ ఆడపిల్ల పెళ్లికి లక్ష రూపాయలు, తులం బంగారం అందజేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను వివిధ గ్రామాలకు 50 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని త్వరలో సర్పంచుల పదవీకాలం అయిపోతుంది నందున వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు సహాయ సహకారాలు అందజేసే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య మున్సిపాలిటీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచులు కడెం యాకయ్య, పాడియా రమేష్, జాటోత్ శారదా రమేష్ నాయక్, ఎంపీటీసీలు కిరణ్, నాయకులు మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్, అధికారులు కమిషనర్ సరస్వతి, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భోజనం ప్లేట్లు పంపిణీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ అధ్యక్షులు మాధవ పెద్ది వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కేసముద్రం మండలంలోని అన్నారం, ధర్మారంతండ, తాళ్లపూసపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్ వాడీ కేంద్రాలలోని చిన్నారులకు, ఆయా పాఠశాలలలోని చిన్న పిల్లలకు120 మందికి భోజనం ప్లేట్లు అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాధవ పెద్ది వెంకట్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలలోని చిన్నారులకు స్టీల్‌ప్లేట్లు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ టీచర్లు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకట్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు అనుమాండ్ల వెంకటేశ్వర్లు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు బి.శ్రీధర్, ఎండి అబ్దుల్ సత్తార్, నాగన బోయిన వెంకటేశ్వర్లు,సూర్య ప్రకాష్,వట్నాల సత్యనారాయణ, వెంకట్రావు తోపాటు ఆయా అంగన్ వాడీ కేంద్రాల టీచర్లు,ఆయాలు. తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి : కాలు నాయక్

నవతెలంగాణ-చిన్నగూడూరు



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని రైసింగ్ సన్ స్కూల్ కరస్పాండెంట్ కాలు నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైసింగ్ సన్ స్కూల్‌లో వార్షికోత్సవ క్రీడలను నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషధారణలతో నృత్యాలు చేసి అలరించారు. అదే విధంగా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం షేక్ అఫ్జల్, బిన్నీ థామస్, ప్రిన్సిపల్ సంతోష్, అబ్రహం, అశోక్, పాషా, సంతోష్, శెల్మి, కృష్ణవేణి, శారద, మునీంద్ర, స్వాతి, సునీత, మానస, ఆశ జ్యోతి విద్యార్థులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మరిపెడ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మరిపెడ



టీఎస్ యూటీఎఫ్ మరిపెడ మండలాధ్యక్షులుగా గుగులోత్ గోవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా చెరుకుపల్లి ప్రభాకర్‌రావులను ఏకాగ్రంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి నామ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనచారి తెలిపారు. సోమవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ మహాసభ జరిగింది. ఈ మహాసభలకు వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నూతన కమిటీని ఈ సందర్భంగా ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ అధ్యక్షులుగా జి.గోవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా చెరుకుపల్లి ప్రభాకర్‌రావు, ఉపాధ్యక్షులుగా ఆలేటి ప్రగతి, గుగులోత్ మంగు, కోశాధికారిగా తల్లాడ శ్యామ్, కార్యదర్శులు పి.శ్రీనివాసరావు, ఆలువాల ఐలయ్య, కొమ్మనబోయిన వెంకన్న, భీమాండ్ల సారయ్య, గుగులోత్ మంగిలాల్, ఇస్రత్ బేగం, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఆళ్ళ మురళీకృష్ణ, సభ్యులుగా రవి, నరసింహారావులు, మహిళా సాంస్కృతిక కన్వీనర్‌గా జ్యోతిలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా డెలిగేట్లుగా నందిగామ జనార్ధనా చారి, కోట వెంకన్న, రాజు, ప్రసాదరావులను నియమించుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మండల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

బాలికల పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జడ్జి సరిత

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని బాలికల పోస్టు మెట్రిక్ హాస్టల్‌ను స్థానిక జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత సోమవారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో హాస్టల్ వార్డెన్, నైట్ డ్యూటీ వాచ్మెన్, ఇతర సిబ్బంది ఎవరు అందుబాటులో లేరు. అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేయగా ముందస్తు అనుమతి తీసుకోకుండా సిబ్బంది గైర్హాజరవడాన్ని తీవ్రంగా పరిగణించారు. తదుపరి విద్యార్థులకు అందిస్తున్నటువంటి మెనూ, సదుపాయాలను వారు తనిఖీ చేశారు. హాస్టల్లో బాలికలకు ఉన్నటువంటి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్నటువంటి మెనూలో ఉన్న ప్రకారం ఆహారం అందుబాటులో లేదని గుర్తించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం పనికిరాదన్నారు.



ఆంగ్ల నైపుణ్యతను వెలికి తీయాలి : ఎంపీడీవో కే.ధన్‌సింగ్

నవతెలంగాణ-మరిపెడ

ంగ్లంలో ఉన్న నైపుణ్యతను వెలికి తీయాలని ఎంపీడీవో ధన్సింగ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆధ్వర్యంలో మండల స్థాయి స్పెల్ విజార్డ్ ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్ మహబూబాబాద్ జిల్లా ఎల్టా జనరల్ సెక్రెటరీ బైరుగాని రామ్మోహన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో కె.దన్‌సింగ్ మాట్లాడుతూ ఎల్టా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల ఆంగ్లభాష ఉన్నతికి ఎంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు ఆంగ్లం అభివృద్ధి చేసుకున్నట్లయితే సమాజంలో ఎదురయ్యే అన్ని రకాల పోటీ పరీక్షలలో విజయం సాధించి, ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అవకాశం ఉందన్నారు. సీతారాంపురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రామచంద్రు మాట్లాడుతూ ఉన్నత చదువుల్లో అన్ని సబ్జెక్ట్స్ కూడా ఇంగ్లీషులోనే ఉంటాయని,ఇంగ్లీష్‌ని అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులను కోరారు. తదుపరి విద్యార్థులకు స్పెల్ విజార్డ్ పరీక్ష నిర్వహించారు. ఇందులో రెసిడెన్షియల్ పాఠశాలలో మోడల్ స్కూల్ విద్యార్థిని ఎస్.తీర్థ ప్రథమ స్థానం పొందారు. నాన్ రెసిడెన్షియల్ పాఠశాలలో జెడ్పీహెచ్ఎస్ గుండెపుడి నుండి సిహెచ్. వైష్ణవి ప్రథమ స్థానం పొందారు. ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో ఫిబ్రవరి 13న మహబూబాబాద్‌లో పాల్గొంటారు. విద్యార్థినులందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్, ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులకు మెమెంటోలు అందజశారు. ఈకార్యక్రమంలో ఎల్టా జిల్లా జాయింట్ సెక్రెటరీ భూమా వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ మంగు, గైడ్ టీచర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



స్పెల్ విజార్డ్ డ్రామా పోటీలు - బహుమతులు అందజేత

నవతెలంగాణ-బయ్యారం

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ మండల ఆధ్వర్యంలో స్పెల్ విజార్డ్ అండ్ డ్రామా పోటీలను మండలంలోని జెడ్పీహెచ్ఎస్ (బాలుర) ప్రభుత్వ పాఠశాలలో చదివే 8, 9 తరగతుల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. స్పెల్ విజార్డ్ పోటీలో ఎన్.అభినయ్ జెడ్పిహెచ్ఎస్ వెంకట్రాంపురం నాన్ రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమ బహుమతి పొందారు. పి. ఉదయశ్రీ కేజీబీవీ బయ్యారం రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమ బహుమతి పొందారు. డ్రామా కాంపిటీషన్లో ప్రథమ బహుమతి నాన్ రెసిడెన్షియల్ విభాగంలో టి.హేమశ్రీ అండ్ టీం గెలుపొందారు. రెసిడెన్షియల్ విభాగంలో పి.ఉదయశ్రీ అండ్ టీం గెలుపొందారు. వీరికి మెమొంటోలు, ప్రశంస పత్రాలను బయ్యారం మండలం నోడల్ అధికారి పి.దేవేంద్ర చారి, హెచ్ఎం అందజేశారు. విద్యార్థులు వివిధ భాషలలో నైపుణ్యాలను పెంచుకోవాలని కష్టపడితే మంచి భవిష్యత్తు ఉంటుందని, ఇంగ్లీష్ అనేది జీవితంలో బాగా ఉపయోగపడుతుందని రోజు వారీగా ప్రాక్టీస్ చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్టా బయ్యారం మండల కన్వీనర్ గాడిపల్లి శ్రీను, కో కన్వీనర్ వి.వీరన్న, ఎన్.సాధ్వీమణి, బి.స్వప్న పాల్గొన్నారు.

ముత్తితండాలో సీపీఎం ఆధ్వర్యంలో రాంసింగ్ వర్ధంతి

నవతెలంగాణ-గార్ల

మండలంలోని ముత్తితండా గ్రామంలో సీపీఎం గ్రామ శాఖ అధ్వర్యంలో ఆ గ్రామ సీనియర్ నాయకులు భూక్య రామ్ సింగ్ నాయక్ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్య హరి నాయక్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఇమ్మడి గోవింద్‌లు మాట్లాడుతూ గ్రామంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని పార్టీని విస్తరించారని రాంసింగ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో ముత్తి తండ గ్రామ శాఖ సభ్యులు భూక్యా హరి సింగ్, భూక్యా తారాచంద్, భూక్య శ్రీను, శంకర్, భూక్య అశోక్, కోటేష్, భూక్యా వెంకన్న, ఇస్లావత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీ చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సుబేదారి

హన్మకొండ జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు అధిక మొత్తంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థల పైన చెర్యలు తీసుకోవాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద ప్రమీల నరేష్ అన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పెట్టా లని స్టూడెంట్ మేనేజ్ మెంట్ హాస్టల్ విద్యార్థులకు సొంత భవనాలు నిర్మించాలని పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌ని విడుదల చేయాలని హన్మకొండ కలెక్టర్ సిక్తా పట్నా యక్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని లేకపోతే జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడుతాం అని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ నాయకులు రమేష్, ఉదయ్, సాయి, శ్రీనా థ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు లురుస్‌లో రీసెర్చ్ అనలిస్ట్‌ల ఎంపిక

నవతెలంగాణ-నయీంనగర్

హైదరాబాద్ కేంద్రం గా నిర్వహించ బడుతున్న "లురుస్ ల్యాబ్స్" లో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ లో పని చేయటానికి 'రీసెర్చ్ అనలిస్ట్'లను ఎంపిక చేయటానికి ప్రాంగణ నియామకాలు జనవరి 30 వ తేది ఉదయం 9.30 గంటల నుంచి కాకతీయ యూనివర్సిటీ విశ్వవిద్యాలయ కెమిస్ట్రీ విభాగ సెమి నార్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు విభాగ అధిపతి ఆచార్య టి సవితా జ్యోత్స్న తెలిపారు. 2023/2024 విద్యా సంవత్సరాలల్లో ఎంఎస్సీ (ఆర్గానిక్ కెమిస్ట్రీ/అనలిటికల్ కెమిస్ట్రీ) పూర్తి చేసిన/పూర్తి చేయబోతున్న అదే విధంగా ఎం ఫార్మసీ (క్వాలిటీ అనలటిక్స్/ఫార్మా అనలటిక్స్) అభ్యర్థులు అర్హులు అని, ఎంపిక అ యిన అభ్యర్థులు హైదరాబాద్ కేంద్రం గా పని చేయవలసి ఉంటుంది అని, వీరికి వార్షిక వేతనం రూ.2.50లు ఉంటుంది అని ఆమె తెలిపారు. అభ్యర్థులు బయో డేటా, పాస్ పోర్ట్ సైజు ఫోటో, అకాడమిక్ ధ్రువపత్రాల తో, సంబంధిత కళాశాల గుర్తింపు కార్డ్ తో హాజరు కావాలని, ఎవైన సందేహాలు ఉంటె ప్లేస్ మెంట్ సెల్ బి.కిరణ్ కుమార్, వి.రమణ బాబు ను సంప్రదించ వచ్చు అని ఆమె తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి : రేవూరి



నవతెలంగాణ-సంగెం

కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికీ న్యాయం జరుగుతుందని, గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో నెరవేర్చడానికి కషి చేస్తానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మండలంలోని పోచమ్మ తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.గ్రామ సమస్యలను నా దష్టికి తీసుకువచ్చారని ప్రాధాన్యత క్రమంలో వాటిని పూర్తి చేసేందుకు తాను కషి చేస్తానని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని అన్నారు. ప్రజల సహకారం ఉన్నప్పుడే అభివద్ధి సాధ్యమని అందుకు మీ అందరి సహకారంతో గ్రామాల అభివద్ధికి చిత్తశుద్ధితో తాను కషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారిగా గ్రామానికి వచ్చిన రేవూరి కి గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తో పాటు పంచాయతీ వార్డు సభ్యులు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందగట్ల కళావతి, స్థానిక సర్పంచ్ గుగులోత్ రమా రవీందర్, డి ఈ జ్ఞానేశ్వర్, ఎంపీడీవో రవీందర్, మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి

నవతెలంగాణ-శాయంపేట

బాల్యవివాహాలను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పరకాల సిడిపిఓ భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని నేరేడుప ల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారంహెచ్ఎం మాధవి అధ్య క్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మా ట్లాడా రు. బేటి బచావో-బేటి పడావో కార్యక్రమం పై విద్యార్థులకు వివరిం చారు. ఆత్మరక్షణ, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల, అంగ న్వాడీ టీచర్లు రమాదేవి, కావ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి పెద్ది పరామర్శ

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని నారక్కపేట మాజీ సర్పంచ్ చెన్నమల నరసయ్య మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వారి మతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి, సర్పంచ్ వక్కల మల్లక్క, ఎంపీటీసీ విజయలక్ష్మి రవి, మాజీ సర్పంచులు, క్లస్టర్ ఇన్చార్జీలు, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాలు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబ రాలు మండల స్థాయి టాలెంట్ పరీక్ష సోమవారం నిర్వహించా రు. ఈ పరీక్షలలో పాల్గొనేందుకు మండలంలోని వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు, గైడ్ టీచర్లు పాల్గొన్నారు. మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో విజేతలుగా నిలిచి ప్రథమ బహుమతి జడ్పీహెచ్ఎస్ నల్లబెల్లి, ద్వితీయ బహుమతిగా కాకతీయ బ్రిలియంట్ స్టార్, తతీయ బహుమతిగా కేజీబీవీ నల్లబెల్లి విద్యార్థులకు బహుమతుల దాత గందె శ్రీనివాస్ గుప్తా బహుమతులను అందించగా స్థానిక ఎస్సై ఎన్ నగేష్ బహుమతులను ప్రధానం చేసి ప్రశంస పత్రాలను విద్యార్థులకు అం దించారు. వీరిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని ని ర్వాహకులు రాజాబోస్, సంతోష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వసంత, ఎస్.రాజయ్య, గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా, ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలో జెడ్పీఎస్ఎస్‌లో సోమవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబ రాలు 2023 పరీక్షను మండల నోడల్ అధికారి గాయపులింగారెడ్డి, హెచ్ఎం రమేష్, జేవీవీ కన్వీనర్ పాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెడ్పి హెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్షకు మండలంలోని వివిధ పాఠశాలలలో మొదటి స్థానం వ చ్చిన 8, 9, 10 విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ మండల స్థాయిలో పరీ క్ష నిర్వహించగా తెలుగు మీడియం లో జెడ్పీఎస్ఎస్ పర్వతగిరి ప్రథ మ, ఇంగ్లీష్ మీడియంలో జెడ్పీఎస్ఎస్ కొంకపాక ఉన్నత పాఠశాల ప్రథమ,. ప్రైవేటు పాఠశాలల నుండి ఆర్‌డిఎఫ్ కల్లెడ ఉన్నత పాఠశాల ప్రథమ బహుమతులు లభించాయి.

జాతీయస్థాయి అథ్లెటిక్ క్రీడలకు ఎంపిక

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగ తుల గురుకుల పాఠశాల విద్యార్థులు అథ్లెటిక్ విభాగంలో జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మోతే రాజకుమార్ తెలిపా రు. టెన్నికార్ జూనియర్స్‌లో ఏ.నిషిత్, వాలీబాల్‌లో శివకుమార్, అథ్లె టిక్ విభాగం అండర్-17లో ఏ.రాహుల్ జావలిన్ త్రో విభాగంలో నేషనల్ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని వడ్లకొండ లో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి వడ్లకొండ వాస్తవ్యులు కోదాటి సంపత్ రావు తమ వంతు సహాయంగా విరాళం 50,116లు విరాళంగా సర్పంచ్ అమడగాని రాజు యాదవ్ కు అందజేశారు.

బ్లాక్ స్పాట్ యాక్సిడెంట్ జోన్‌లను పరిశీలించిన ఏసీపీ

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి పోలీసు స్టేషన్ పరిధిలోని బ్లాక్ స్పాట్ యాక్సిడెంట్ జోన్‌లను సోమవారం కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి ప్రమాదాల నివారణ కోసం ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో రేడియం కోన్స్‌ను, ప్లాస్టిక్ డివైడర్స్‌ను బిగించారు. ప్రమాదాల నివారణ కోసం పోలీసులు చేస్తున్న కృషిని ఏసీపీ డేవిడ్ రాజు అభినందించారు. ఈ సందర్భంగా డేవిడ్ రాజు మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రమాదాల నివారణలో ప్రజలు, పోలీసులకు సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్‌ను పాటిస్తే ప్రమాదాలను సాధ్యమైనంతవరకు నివారించవచ్చన్నారు. హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి పర్యవేక్షణలో బ్లాక్ స్పాట్ యాక్సిడెంట్ జోన్‌లలో ప్రమాదాల నివారణ కోసం బిగించిన ట్రాఫిక్ రేడియం కోన్స్ ప్రమాదాల నివారణ కోసం ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి రేడియం కోన్స్ ధ్వంసానికి పాల్పడితే వాహనదారులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంట ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపితో పాటు ఎస్సైలు కందాల అశోక్, సురేష్, ఎండీ.వలీ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

విద్యను మించిన ఆస్తిలేదు : కేయూ వీసీ రమేష్







- ఘనంగా ఏకశిల విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ- వర్ధన్నపేట

విద్యను మించిన ఈ ఈ వ్యవస్థలో మరొకటి లేదని కాకతీయ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ తాటికొండ రమేష్ అన్నారు. సోమవారం ఏకశిల ఈ -టెక్నో స్కూల్, పున్నేలు, ఐనవోలులో విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగా యి. ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకతీయ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ తాటికొండ రమేష్, మామునూరు డిఎస్పీ బి.వేణుగోపాల్ రెడ్డి హాజరైనారు. కార్య క్రమాన్ని ఉద్దేశించి కేయూ వీసీ రమేష్ మాట్లాడుతూ కష్టపడి మీరు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడమే గెలుపుకాదని, ఆ గెలుపు ఓనలుగురికి ఉపయోగపడినప్పు డు అదేఅసలైన విజయం అని తెలిపారు. ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండాలనే లక్షణం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. ఏదైనా సాధించాలని సంకల్పం ఉన్న వారు మొదట తమ బలహీనతలపై యుద్ధం ప్రకటించినప్పుడే విజయం తమ వాకిట్లో ఉంటుందని పునరుద్ఘాటించారు. గౌరవ అతిథులు మామునూరు డిఎస్పీ బి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బాల్యం చాలా అమూల్యమైనదని , మంచి అలవాట్లు, సత్ప్రవర్తన కలిగి భారత పౌరుడిగా దేశానికి సేవ చేసే దిశగా అడుగులు వేయాలని హితవు పలికారు.

సమాజం నీకేమిచ్చిందని కాదు సమాజానికి నువ్వేం చేసావని ఆలోచన దక్పథం పెంపొందించుకోవాలన్నారు. ఏదైనా లక్ష్యాన్ని చేరుకోవాలని మొదలు పెట్టినప్పుడు ఎంతైతే పట్టుదలతో ఉంటామో ఆ పట్టుదల అనేది లక్ష్యం చేరేవరకు అంతే ఉండాలే కాని, లక్ష సాధనలో అలసత్వం పనికిరాదని తెలిపారు ఏకశిల వి ద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మా ఏకశిల విద్యా సంస్థలు నిత్యనూతనఒరవడితో, మంచి ఫలితాలతో,ఒక ప్రత్యేక శైలితో ముందుకు వెళ్తున్నాయని తెలిపారు. ప్రతి విద్యార్థి తాను జీవితంలో స్థిరపడడానికి కావలసిన వనరులు తమ ముందు ఎన్నో రకాలుగా ఉంటాయని కానీ వాటిని గుర్తించి, సద్వినియోగం చేసుకొని ఆ దిశగా పయనించినప్పుడే గెలుపు బావుట ఎగరేస్తారని అన్నారు. మీలక్ష్యసాధనలో, మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్నకలలను నెరవేర్చు టలో, మీ ఉజ్వల భవిష్యత్తుకై ఏకశిల విద్యాసంస్థలు ఎల్లప్పుడు ముందుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి , కెరియర్ గార్డెన్ చైర్మన్ జి శివప్రసాద్, తేజ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ వి . వి.రమణ రెడ్డి, అడ్మిన్ ఇన్చార్జ్ ఎండీ.బాబా, వైస్ ప్రిన్సిపాల్ కే.రవికిరణ్ , ఉపా ధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నా ఓటమికి నాదే బాధ్యత : పెద్ది



నవతెలంగాణ-నర్సంపేట

అసెంబ్లీ ఎన్నికల్లో తన ఓటమికి తానే బాధ్యతవహిస్తాననీ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం నియోజక వర్గ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులతో పద్మశాలి ఫంక్షన్ హ ల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ విస్తత స్థాయి సమావేశానికి మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎంపీ సీతారాంనాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడా రు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చ డంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెం దిందన్నారు. ఇప్పటివరకు రెండు ఎకరా లు పైబడి ఉన్న రైతులకు రైతుబంధు పథ కం కింద పెట్టుబడి సహాయాన్ని విడు దల చేయలేదన్నారు. పాకాలకు గోదావరి నీళ్ల విడుదల చేయకపోవడంతో రైతు లు యాసంగి సాగుపై ఆందోళన చెందుతున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వంద రోజులు గడువు మార్చి 14 నాటికి ముగుస్తుందన్నారు. హామీలను అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ మాటలు చెపుతూ దాటి వేసేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. హామీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ కు ప్రతిపక్షం అంటే ఎలా ఉంటుందో మనమందరం కాంగ్రెస్ ప్రభుత్వానికి చూపించాలన్నారు. ఆరు నెలల నుండి నర్సంపేట అభివద్ధి కోసం తీసుకువచ్చిన జీవోలను, పథకాలను ఇప్పుడు వచ్చిన ఎమ్మెల్యే ఆపమని చెప్పడంతో ప్రభుత్వం ఆపివేసిందన్నారు.

ఇప్పటివరకు రూ. 760 కోట్ల నిధులను నర్సంపేట అభివద్ధి కోసం తీసుకురాగా, ఆ పనులన్నింటినీ ఎమ్మెల్యే ఆపాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం ఎంతో వరకు సమంజసమని ప్రశ్నించారు. నియోజకవర్గానికి వచ్చిన 760 కోట్ల నిధులపై చర్చ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్, జెడ్పీ ఫ్లోర్ లీడర్ స్వప్న, వైస్ జెడ్పీ చైర్ పర్సన్, ఓడీసీఎంఎస్ చైర్మన్, పట్టణ పార్టీ అధ్యక్షులు, వివిధ మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, ఎంపిటిసిలు, సర్పంచ్ లు, కౌన్సిలర్లు, ఛైర్మన్లు, డైరెకర్లు, పార్టీ ముఖ్య కార్యకర్తలు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ కౌన్సిలర్ లకు బీఫామ్ ల అందజేత

- క్యాంపునకు వెళ్లిన కౌన్సిలర్ లపై ఆగ్రహం



నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మానంపై సోమవారం నర్సంపేట బిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నేతత్వంలో సమావేశాన్ని నిర్వహించా రు. అనంతం బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఈ సమావేశానికి 15 మంది సభ్యులు మాత్రమే హాజరు కాగా మిగతా ముగ్గురు సభ్యులైన గుంటి రజిని-కిషన్,ఎండి. పాషా, దార్ల రమాదేవి గైర్హాజరయ్యారు. ఈ ముగ్గురు కొన్నేండ్లగా రోజులుగా పార్టీకి అందుబాటులో రావడం లేదన్నారు. క్యాంపులను నిర్వహించడానికి బీఆర్ఎస్ ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. నేడు కొన్ని వార్త పత్రికల్లో వచ్చిన వార్తలన్నీ అవాస్తవాలని,పార్టీ నిర్ణయాన్ని విప్ ద్వారా సభ్యులకు అందచేయగా ఈ 15 మంది సభ్యులు మాత్రం పార్టీకి అనుకూలంగా స్వీకరించారని తెలిపారు. ఈ విప్ తీసుకోడానికి అందుబాటులో ఈ ముగ్గురు సభ్యులపై పార్టీ తదుపరి చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఎర్ర జెండా నీడలోనే పేదలకు న్యాయం

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఎర్రజెండా నీడలోనే పేదలకు న్యా యం జరుగుతుందని సీపీఐ రాష్ట్ర కార్యవ ర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వాన్ని హ న్మకొండ జిల్లా కేంద్రంలో సోమవారం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదు నూరి జ్యోతి చేతుల మీదుగా ఇల్లందుల సాంబయ్య, ఇల్లందుల లక్ష్మిలు సీపీఐ సభ్య త్వాన్ని స్వీకరించారు. ప్రజా పోరాటాలలో క్రియాశీలకంగా పాల్గొంటూ రాష్ట్ర రజక సంఘములో కార్యవర్గ సభ్యులుగా పనిచేయడాన్ని నేదునూరి జ్యోతి అభినందించారు. ఈ కార్యక్రమం సీపీఐ హనుమకొండ జిల్లా సమితి సభ్యులు నేదునూరి రాజమౌళి పాల్గొన్నారు.

బీఎస్పీ నియోజకవర్గం అధ్యక్షునిగా సామెల్



నవతెలంగాణ-కాశిబుగ్గ

బిఎస్పి వర్ధన్నపేట నియోజకవర్గ అ ధ్యక్షునిగా చింత సామెల్ సీయోను ని యమితులయ్యారు. ఈమేరకు సోమ వారం నగరంలోని బిఎస్పి కార్యాల యం లో జరిగిన సమావేశంలో సామె ల్‌కు బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు, వరంగ ల్ పార్ల మెంటు ఇంచార్జ్ మంద శ్యామ్ నియామక ఉత్తర్వులు అందించారు. ఈసంద ర్భంగా మందశ్యామ్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీలను ఐక్యం చేసి బ హుజన రాజ్యాధికారం దిశగా కషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మాసాని రమేష్, రాజేశ్వరి, నాగరాజు, వేణు గోపాల్, పరమేశ్వర్, మధు, కృష్ణ గౌడ్, అవినాష్, నవీన్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ బహిరంగ సభను విజయవంతం చేయాలి







నవతెలంగాణ-ఐనవోలు

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాలు. జనవరి 31, ఫిబ్రవరి 1, 2 తేదీల్లో ఫాతిమా నగర్‌లో బాలవికాస ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా జనవరి 31న వేయి స్తంభాలగుడి నుండి పబ్లిక్‌గార్డెన్ వరకు భారీ కార్మిక ర్యాలీ జరుగుతుందని ఈ ర్యాలీకి సిపిఎం పార్టీలు పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు హేమలత తపన్ సేన, ఆల్ ఇండియా కార్మిక సంఘం నాయకులు హాజరవుతున్నారు. దీనికి అన్ని రంగాల కార్మికులు ప్రజలు హాజరుకావాలని. తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చుక్కయ్య,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య కార్మికులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ప్రజా సంఘాల సమావేశం మేకిరి మోహన్రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సిఐటియు జాతీయ సమావేశాలు జనవరి 31 ఫిబ్రవరి 1, 2 తేదీలలో హను మకొండలోని ఫాతిమా నగర్ బాలవికాస్ లో జరుగుతున్నాయని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను చర్చించి భవి ష్యత్ పోరాటాలకు రూపకల్పన చేస్తారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐ సి, బిఎస్ఎన్ఎల్, విమానాశ్రయాలు, రైల్వే రంగం, రక్షణ రంగం లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు కారు చౌకగా అమ్ముతున్నారని దేశంలో మతోన్మాద విధానాలను అవలంబిస్తుందని వారు అన్నారు. ప్రభుత్వ రంగ రక్షణ కోసం సిఐటియు అనేక పోరాటం నిర్వహిస్తుందని అన్నారు.31 జరిగే బహిరంగ సభకు కార్మికుల ప్రజల అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేఎస్.రెడ్డి, ఉప్పలయ్య, నాగరాజు, కుసుంబ దేవేందర్, నర్స య్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : సీఐటీయూ జాతీయ సమావేశాల బహిరంగ సభ ఈనెల 31 జరగబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షుడు పుల్లా అశోక్ పిలుపునిచ్చారు. సీఐటీయూ మండల కన్వీనర్ వీణవంక రమేష్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1 నుండి 3 వరకు వరకు ఫాతిమానగర్ బాల వికా సలో జరగబోయే జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాల వాల్ పోస్టర్స్ విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పుల్ల అశోక్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కనిస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలి. లేబర్ కోర్టు, విద్యుత్తు సవరణ బిల్లు 2022 రద్దు చేయాలి, వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ప్రకటించాలి, కాంటాక్ట్ విధానం రద్దుచేసి ఔట్సోర్స్ కార్మికులను పర్మినెంట్ చేయాలి, అంగన్వాడి, ఆశా మధ్యాహ్న భోజనం ,ఐకెపి ఫీల్డ్ అసిస్టెంట్ కస్తూరిబా లాంటి స్కీన్ వర్కర్లను చట్టపరమైన కనిస వేత నాలు చెల్లించాలి. వారిని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలి, ప్రజా ఉద్యమకారులపై నిర్బంధాన్ని ఆపాలి, అలాగే వారిపై కేసులుఎత్తివేయాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎలుకతుర్తిమండల కన్వీనర్ వీణవంక రమేష్ చారి, కార్మికులు మల్లయ్యకుమార్, రమేష్, ఐలయ్య, రవి, బోస్, ఎల్ల స్వామి, రాజేందర్, శ్రీను,పున్నం చందర్, తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : ఈనెల 31న హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ లో జరుగుతున్న సిఐటియు బహిరంగ సభ పోస్టర్ ను సోమవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వద్ద సిఐటియు కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు అందించాలని, పెరిగిన నిత్యవసర సరుకులు తగ్గించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులకు అందేటట్లు చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 31న జరిగే బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిఐటియు జాతీయ కార్యదర్శి కామ్రేడ్ తపన్ సెన్, సిఐటియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి బీవీ రాఘవులు హాజరవుతున్నందున ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కంది రవి, ఎస్.కె పాషా, జన్ను ప్రవీణ్, జన్ను చిట్టి, ఎనుగంటి రాజలింగం, జన్ను అనిల్, జనగాం నాగరాజు, పల్లెబోయిన శ్రీను, అనిత, మంజుల, సమ్మక్క, గౌస్ పాషా, మనీషా, శివాజీ, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

కలలు సాకారంగా ఎస్సార్ యూనివర్సిటీ ప్రథమ స్నాతకోత్సవం

- ఎస్సార్ విశ్వవిద్యాలయం విసి దీపక్‌గార్గ్



నవతెలంగాణ-హసన్‌పర్తి

కలలు సాకారంగా మార్చి 16న ఎస్సార్ యూనివర్సిటీలో ప్రథమ స్నాతకోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్సార్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ దీపక్ గార్గ్ అన్నారు. మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయం ఆవరణలో జరిగిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సార్ యూనివర్సిటీ ప్రథమ స్నాతకోత్సవం ప్రతిభావంతులైన విద్యార్థుల కృషి, అంకితభావ, విజయాలకు నిదర్శనమన్నారు. ఇది విద్యార్థుల ప్రగతికి ఒక మైలురాయిగా ఆయన అభివర్ణించారు. ఈ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా నేషనల్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ ఫోరం చైర్మెన్, న్యాక్ చైర్మెన్, ఎన్‌బీఏ చైర్మెన్ అనిల్ డి.సహస్రబుదే హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. 2020లో ఎస్సార్ ప్రైవేటు యూనివర్సిటీగా ఆమో దించబడిందన్నారు. ఇది మొదటి ఐదు ప్రైవేటు విశ్వవిద్యాల యాలలో ఒకటిగాఆమోదంపొందడం హర్షణీయమన్నారు. ఎస్సార్ విద్యా సంస్థలు నాణ్యమైన విద్యకు మారుపేరుగా 45 సంవత్స రాలుగా విద్యారంగంలో ముందుందన్నారు. ఎన్ఐఆర్ఎఫ్ ఇంజనీ రింగ్ విభాగం ర్యాంకులలో జాతీయ స్థాయిలో 98వ స్థానంలో గుర్తింపుపొందిందన్నారు.ఎన్‌బీఏ, టీఐఈఆర్ఐ అక్రిడిటేషన్ సాధిం చిందన్నారు. నూతన ఆవిష్కరణలో జాతీయ స్థాయిలో అటల్ ర్యాంకింగ్‌లో ప్రథమస్థానం పొందిందన్నారు. నాణ్యమైన విద్య పరి శ్రమల అంశాలు, నూతన ఆవిష్కరణలు వంటి అంశాలతో యూని వర్సిటీ ముందుకు సాగుతుందన్నారు. మార్చి 16న జరిగే కాన్వకే షన్‌లో అధికారిక ఊరేగింపు, అకాడమిక్ రాజప్రదర్శన, డిగ్రీల ప్రదానం, గౌరవ డాక్టరేట్ల ప్రదానం, ఉన్నతస్థాయి పూర్వ విద్యార్థులకు సత్కారం, కాంక్లేవ్స్, టాసింగ్ ఆఫ్ క్యాప్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇది స్టూడెంట్స్, పేరెంట్స్, అలుమ్ని, అనుభవజ్ఞులైన ఇండస్ట్రీ, అకాడమిక్స్ యొక్క కలయిక అని ఈ స్నాతకోత్సవంలో సుమారుగా 8వేల నుంచి 10వేల వరకు వ్యక్తులు హాజర వుతారని అంచనా వేస్తున్నట్లు చెప్పారు.

ఈ సమావేశంలో కాన్వకేషన్ కమిటీ చైర్మెన్ డాక్టర్ సి.వి.గురురావు, రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.అర్చనారెడ్డి, ప్రెస్, పబ్లిసిటీ కన్వీనర్స్ డాక్టర్ ఎన్.సుమన్ కుమార్, డాక్టర్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.